



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





సంపుటి : 23 | సంచిక : 242 | ది. 1-12-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# మన యువతే మన భవిష్యత్తు..

- కెఎల్ యూనివర్శిటీ 14వ స్నాతకోత్సవంలో పాల్గొన్న మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్.
- 42 బంగారు పతకాలు.
- 37 రజిత పతకాలు.
- 166 మంది పి. హెచ్. డి
- 604 మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్
- 3936 అండర్ గ్రాడ్యుయేషన్.

మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్.



**గుంటూరు,నవంబర్ 30 (వార్తాప్రభ) :** కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ 14వ స్నాతకోత్సవం శనివారం నాడు వడ్డేశ్వరంలోని వర్శిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ మాట్లాడుతూ తనను కెఎల్ వర్శిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు ఆనందంగా ఉందన్నారు. యువతే మన భవిష్యత్తు అని అన్నారు. ముఖ్యంగా మనదేశంలో ఉన్న యువతకు శారీరక దృడత్వం అవసరమన్నారు. యోగా , ప్రాణయామం, వ్యాయామం లాంటి కసరత్తులు చేస్తూ యువత ఎప్పుడూ దృడంగా ఉండాలన్నారు. విద్య వలన వినయం వస్తుందన్నారు. వినయం మనిషిని ఉన్నత స్థాయికి తీసుకువెళుతుందన్నారు. 21వ శతాబ్దంలో కేవలం డిగ్రీ ఉంటే సరిపోదన్నారు. డిగ్రీతో పాటు నైపుణ్యాలు నేటి యువతకు అవరసమని పేర్కొన్నారు. ప్రపంచం నూతన ఆవిష్కరణలతో దూసుకుపోతుందన్నారు. అందుకు భారత యువత కూడా ఏమాత్రం తీసిపోదన్నారు. నిత్యం నేర్చుకునే తత్వమే అత్యంత శక్తివంతమైన ఆయుధమని అన్నారు. చదువుకునేందుకు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారు ఎంతో మంది ఉండి ఉంటారని, అయితే తాను కూడా గ్రామీణ ప్రాంతం నుండే వచ్చానని చెప్పారు. ఉన్నత పాఠశాల విద్య కోసం ప్రతీ రోజు 6 కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లి వచ్చేవాడినని తన బాల్య జీవితాన్ని గుర్తు చేసుకున్నారు. కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ అధ్యక్షులు శ్రీ కోనేరు సత్యన్నారాయణ గారు మాట్లాడుతూ తాము తమ వర్శిటీలో చదువుతున్న విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు తమ విద్యార్థులు వెళ్లి పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే అత్యున్నత అంతర్జాతీయ స్థాయి నాణ్యతా ప్రమాణాలు కలిగి ఎ ప్లస్ సర్టిఫికేట్ ఉన్న తమ వర్సిటీ లో విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులు దేశ విదేశాల్లో రు.57 లక్షల రూపాయల జీతాలతో ఉద్యోగాలు సాదించి చరిత్ర సృష్టించారని తెలిపారు. వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ మాట్లాడుతూ 2024 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 4 వేల 7వందల 6 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయనున్నట్లు తెలియచేశారు. ఇందులో 166 మంది పి. హెచ్. డి, 604 మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్, 3 వేల 9వందల 36 మంది అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. అలాగే గత విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరచిన 42 మంది విద్యార్థులకు బంగారు, 37 మందికి రజత పతకాలను, నగదు బహుమతులను అందించనున్నట్లు ఆయన చెప్పారు. తమ విశ్వ విద్యాలయానికి చెందిన విద్యార్థులు ఆయా విభాగాలలో సుమారు 170కి పైగా జాతీయ, అంతర్జాతీయ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. అందుకుగాను యుజిసి నుండి కెఎల్ యు కు వంద కోట్ల రూపాయల వరకు నిధులు కేటాయించబడినట్లు పేర్కొన్నారు. తమ వర్సిటీ లో 1200 మంది అత్యంత నిపుణులైన అద్యాపకులు ఉండగా వారిలో 600 మంది వివిద విభాగాలలో డాక్టరేట్ లు సాదించినవారే కావడం విశేషమన్నారు పలువురు విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో వివిద క్రీడలలో బంగారు, రజిత పతకాలు సాదించి దేశం గర్వపడేలా చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి కోనేరు సత్యన్నారాయణ గారు అధ్యక్షత వహించారు. సంధాత కర్త, వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావులు వ్యవహరించారు. కార్యక్రమంలో కెఎల్ ఇఎఫ్ కార్యదర్శి కోనేరు శివకాంచనలత, ఉపాధ్యక్షులు కోనేరు రాజా హరీన్, బోర్డు సభ్యురాలు కోనేరు నిఖిల, అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్ లు, ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# సంపద సృష్టి ద్వారా అభివృద్ధి చేస్తూ ఆ ఫలాలను తిరిగి పేదలకు అందజేస్తాం

- రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతాం
- సాంకేతికతను అనుసంధానం చేసి సెల్ ఫోన్ ల ద్వారా పౌర సేవలు అందజేస్తాం
- రాష్ట్రంలో ల్యాండ్, సాండ్, గంజాయి మాఫియాలు లేకుండా చేస్తాం
- పీఎం సూర్య ఘర్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానల్స్ అందిస్తాం
- రాయదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇచ్చి.. అందుకు తగ్గ కార్యచరణను కూడా రూపొందిస్తాం
- జీడిపల్లి, భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత తీసుకుంటాం..
- నేమకల్లు ప్రజావేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





**అనంతపురం,నవంబర్ 30 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సంపద సృష్టి ద్వారా అభివృద్ధి చేస్తూ ఆ అభివృద్ధి ఫలాలను తిరిగి పేదలకు అందజేస్తామని, ఇదే తమ ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా బొమ్మనహల్ మండలం నేమకల్లు గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో శనివారం మధ్యాహ్నం లబ్ధిదారురాలు పాల్తూరు రుద్రమ్మ భర్త పాల్తూరు మరిచేడప్ప ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పథకం కింద 4,000 రూపాయల వితంతు పెన్షన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా అందజేశారు. అనంతరం ఇందిరమ్మ కాలనీలో గ్రామస్తులతో ముచ్చటించి వారితో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫొటో దిగారు. తదనంతరం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో లబ్ధిదారురాలు బోయ భాగ్యమ్మ భర్త బోయ ముక్కన్న ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పథకం కింద 15 వేల రూపాయల వికలాంగుల పెన్షన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా అందజేశారు. ఆ తరువాత ప్రసిద్ధి గాంచిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకు ని శ్రీ ఆంజనేయస్వామి వారిని సీఎం దర్శించుకు న్నారు. దేవాలయంలోని స్వామివారి మండపం లో ఆలయ అర్చ కులు వేద ఆశీర్వచనం చేసి ముఖ్యమంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి దేవాల యం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక - పేదల సేవలో.. కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. తమ్ముళ్లు హుషారుగా ఉన్నారా.... ఆడబిడ్డలూ.. ఆనందంగా ఉన్నారా అంటూ ఆప్యాయంగా పలకరించి ప్రసంగాన్ని ప్రారంభించారు. తాను ప్రతిపక్షనేతగా ఏప్రిల్ 11వతేదీన అనంతపురం జిల్లాలోని కనేకల్లుకు వచ్చాను. తిరిగి మరల ఈరోజు వచ్చాను. ఆరోజు నేను 11న వచ్చినందుకు ఈరోజు మీరు ప్రతిపక్షానికి 11 సంఖ్యనే ఇచ్చి కూటమి సర్కారును అధికారంలోకి తీసుకువచ్చారు. ఆరోజు గ్రామలకు మంచి రోజులు వస్తాయని, మీ బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని, భూకబ్జాలు చేసే వారి భరతం పడతానని ఆనాడు హామీ ఇచ్చాను. రాయలసీమను రాళ్ల సీమ కాదు రతనాలసీమగా చేస్తామని చెప్పాను. మీ ఆశలు ఏ ప్రభుత్వం నెరవేస్తుందో ఆ ప్రభుత్వానికే మీరు పట్టం కట్టారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 93 శాతం స్ట్రైకింగ్ తో, 57 శాతం ఓట్లు వేసి కూటమి సర్కార్ ను గెలిపించారు. ఆ ఘనత మీకే దక్కిందన్నారు. అనంతపురం వెనుకబడిన జిల్లా అని, అందులో రాయదుర్గం ప్రాంతం మరింత వెనుకబడి ఉందని, ఈ రాయదుర్గం ప్రాంతం ఎడారికీకరణ మారిపోకుండా ఉండడానికి రాయదుర్గాన్ని అన్ని విధాలుగా ఆదుకొని మీ జీవితాల్లో వెలుగు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. హంద్రీనీవాపై 4,500 కోట్లు ఖర్చుపెట్టాం, రాయలసీమలో 12,500 కోట్లు ఇరిగేషన్ పై ఖర్చు పెట్టామని, భైరవాణితిప్పకు సంబంధించి 968 కోట్లు మంజూరు చేసి 35 శాతం పనులు పూర్తి చేశామని, మిగిలిన వాటన్నిటిని పూర్తిచేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మీ ఊరు, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నాకు ఆత్మస్థైర్యాన్ని, శక్తిని, ధైర్యాన్ని, తెలివితేటలు ఇవ్వమని మీ ఊరి ఆంజనేయస్వామిని ప్రార్థించానన్నారు. పేదల పక్షాన ఉండాలని ఎప్పుడూ నా ఆలోచన ఉందన్నారు.

# రైతుల కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధం : సీఎం రేవంత్ రెడ్డి

- భూమి కోల్పోతున్న రైతుకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం
- మాయగాళ్ల మాటలు నమ్మి ప్రాజెక్టులను, పరిశ్రమలను మాత్రం అడ్డుకోవద్దు : సీఎం రేవంత్ రెడ్డి



**మహబూబ్ నగర్,నవంబర్ 30 (వార్తాప్రభ) :** ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతుల కోసం రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రైతుల కోసం ఇంకా సొమ్ము అయినా కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మహబూబ్?నగర్?లో రైతు పండుగ ముగింపు వేడుక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి, బీఆర్?ఎస్? పార్టీపై నిప్పులు చెరిగారు. మరోవైపు రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సహా పాలమూరు అభివృద్ధిపై ప్రసంగించారు. నవంబర్ 30వ తేదీకి ఎంతో ప్రత్యేకత ఉందన్న ఆయన, సరిగ్గా ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కోసం ఉత్సాహంగా ఓట్లు వేసి నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దింపారని అన్నారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ పారుతున్నా జిల్లా ప్రజల కష్టాలు మాత్రం తీరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్? ప్రభుత్వం పదేళ్లలో రైతులకు ఏం చేసిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని సీఎం వ్యాఖ్యానించారు. వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి చేస్తామంటే, అడుగడుగునా అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. రైతు పండుగలో పాల్గొన్న ఆయన, రుణమాఫీ కాని వారి కోసం మరో విడత నిధులు విడుదల చేసినట్లు ప్రకటించారు. మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు : లక్ష కోట్లతో పాలమూరు రాత మారుస్తామనన్న రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్? పెద్దల మాయలో పడితే జైలు జీవితం గడపాల్సి వస్తుందన్నారు. భూసేకరణను అడ్డుకోవద్దని, పాలమూరు బిడ్డ సీఎంగా ఉండీ.. ఈ జిల్లాను అభివృద్ధి చేయకపోతే చరిత్ర తనను క్షమించదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పదేళ్లు అధికారంలో ఉండి, పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసమే లక్ష కోట్లు ఖర్చు చేస్తే, ఆ ప్రాజెక్టు కుప్పకూలిపోయిందని విమర్శించారు. మహబూబ్‌నగర్ ప్రాజెక్టులకు నిధులు ఇచ్చేందుకు కేసీఆర్‌కు మనసొప్పలేదని మండిపడ్డారు. ఎవరెవరో వచ్చి మన జిల్లాను దత్తత తీసుకుంటామని అన్నారని వాళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డనే ఇప్పుడు సీఎంగా ఉన్నాడన్న ఆయన, ఈ జిల్లాను అభివృద్ధి చేయకపోతే తనను చరిత్ర క్షమించదని రేవంత్‌రెడ్డి పలికారు. మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి చేయాలంటే భూసేకరణ చేయాలా వద్దా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్? పెద్దలు రెచ్చగొట్టి ఫామ్‌హౌస్‌లలో సేదదీరుతాని, జైలుకెళ్లి బలయ్యేది మీరేనని స్పష్టంచేశారు. పాలమూరు జిల్లా బాగు కోసమే ప్రాజెక్టులు, పరిశ్రమలు తెస్తున్నానన్న ఆయన, అందరూ సహరికరిస్తేనే అభివృద్ధి సాధ్యమని తేల్చిచెప్పారు. మాయగాళ్ల మాటలు నమ్మి ప్రాజెక్టులను, పరిశ్రమలను మాత్రం అడ్డుకోవద్దని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయండి

- నాయకుల సమావేశంలో వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 30 (వార్తాప్రభ) :** పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి. ఉమ్మడి కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, వైఎస్ఆర్సిపి నాయకులు గరికపాటి రాంబాబు, కో ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగులు మీరా హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు తప్పవని, తప్పకుండా వైఎస్ఆర్సిపి మళ్లీ బలం పుంజుకుంటుందని అందుకు ప్రతి నాయకుడు తమ వంతు కృషి అందించాలని, ప్రతి కార్యకర్త అండగ నిలవాలని, పార్టీ కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డిని గరికపాటి శ్రీదేవి రాంబాబు మరియు కో-ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగులు పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సమస్యలపై పోరాటాలు చేయాలని జగన్ వారికి సూచించారు.

# టీ కన్సల్ట్ సదస్సులో 117 ఒప్పందాలు: మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,నవంబర్ 30 (వార్తాప్రభ) :** ఆవిష్కర్తలతో పెట్టుబడుదారులను కలిపే సహకార సదస్సు-2024 లో 117 ఒప్పందాలు కుదరడం అభినందనీయమని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రశంచారు. టీ కన్సల్ట్ అనే సంస్థ గచ్చిబౌలిలోని టీ హబ్ లో ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సును ఆయన శనివారం ప్రారంభించారు. ఆవిష్కర్తలతో పెట్టుబడిదారులతో కలిపే ఈ కార్యక్రమం అభివృద్ధికి నూతన మార్గాలను అన్వేషిండంలో సహాయ పడుతుందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు అన్నారు. పాలసీ మేకర్స్, ఆవిష్కర్తలు, పరిశ్రమ నేతలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి సదస్సు ఏర్పాటులో తీవ్రంగా శ్రమించిన టీ కన్సల్ట్ సంస్థ వ్యవస్థాపకుడు సందీప్ మక్తాల ను ఆయన అభినందించారు. కొత్త ఒప్పందాల వల్ల రాష్ట్రం ఆవిష్కరణల్లో, పారిశ్రామిక ప్రగతిలో ముందు వెళ్తుందని శ్రీధర్ బాబు తెలిపారు.


## ప్రకటన

నా క్లైంట్ ఏలూరు జిల్లా, చాట్రాయి మండలం, బరుగు గూడెం గ్రామం, డోర్ నెంబర్ 1-85-1, కాపురస్తురాలు కారంగుల మౌనిక భర్త కారంగుల మధు గార్ల ద్వారా సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా, నా క్లైంట్ ది 9-07-2020 వ తేదీన మెస్సర్స్ గుడ్ లైఫ్ హోమ్స్ రిజిస్టర్ నెంబర్ 217/2015 వారి తరపున మేనేజింగ్ పార్ట్నర్ కన్నెగంటి వెంకటేశ్వర్లు, తండ్రి, గురవయ్య, మరియు కన్నెగంటి వెంకట నరసమ్మ భర్త వెంకటేశ్వర్లు, ఫ్లాట్ నెంబర్ 302, సూర్యదేవర టవర్స్, వాసవి నగర్,రోడ్ నెంబర్-1, గురునానక్ కాలనీ, విజయవాడ, ఆరోజున నా క్లైంట్, గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, హాయిలాండ్ సమీపము నందు గల గుడ్ లైఫ్ హోమ్స్ అపార్ట్మెంట్ ఫస్ట్ ఫ్లోర్, ఫ్లాట్ నెంబర్ 202 ను రూపాయలు 50,32,500/- లకు కొనుగోలు చేయడం జరిగినది. అదే రోజున వారికి లక్ష రూపాయలు నగదు మరియు 24 లక్షల రూపాయలు డిడి రూపముగా అందజేయడం జరిగినది. శేషించిన క్రయధనమునకు అనగా రూపాయలు 25,32,500/- నకు సెక్యూరిటీగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విసన్నపేట బ్రాంచ్ వారు జారీ చేయబడిన చెక్కులు 920968, 920969 లను వారికి అందించడం జరిగినది. నా క్లైంటు వారికి చెల్లించవలసిన మొత్తము నగదును చెల్లించిన తరువాత సదరు చెక్కులు తమ వద్ద లేవని అవి కనబడటం లేదని నా క్లైంటుకు తెలియజేయడం జరిగినది. ఎవరైనా పైన ఉదహరించిన చెక్కులను వినియోగించిన ఎడల అది చెల్లుబాటు కాజాలదని మరియు ఆ చెక్కులను వినియోగించిన వ్యక్తులపై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం జరుగుతున్నది. కావున నా క్లైంటుకు సంబంధించిన చెక్కులు అనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విసన్నపేట బ్రాంచ్ వారు జారీ చేయబడిన చెక్కు నెంబర్ 920968, 920969 లను ఎవరికైనా దొరికిన యెడల మా ఆఫీసు అడ్రస్కు గాని లేదా నా క్లైంట్ అడ్రస్ కు గాని పంపించవలసినదిగా తెలియజేయడమైనది. అందించిన వారికి తగు పారితోషకం ఇవ్వడం జరుగును.

ఇట్లు : పిల్లెల్లి నిర్మల్ రాజేష్ బాబు, న్యాయవాది
# 26-9-22, రామరావు స్ట్రీట్, గాంధీనగర్,
విజయవాడ. సెల్ నెంబర్ : 7093002477


# ఒక్క సీటు కోసం...పదుల సంఖ్యలో పోటీ..

- రాష్ట్రంలో రాజ్యసభ ఉప ఎన్నికల హడావుడి

(సి.రాజారెడ్డి)



**కడప,నవంబర్ 30 (వార్తాప్రభ) :** వైకాపా నుంచి గెలిచిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేయడంతో..ఇప్పుడు ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. వైకాపాకు చెందిన మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్యలు తమ రాజ్యసభ్యత్వాలకు రాజీనామా చేశారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విధానాలు నచ్చక తాము రాజీనామా చేస్తున్నామని వారు ప్రకటించారు. వైకాపాకు రాజీనామా చేసిన వీరిలో బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ టిడిపిలో చేరారు. తనకు ఢిల్లీ రాజకీయాలపై ఆసక్తి లేదని, రాష్ట్ర రాజకీయాల్లోనే కొనసాగుతానని మోపిదేవి ఇప్పటికే ప్రకటించారు. నెల్లూరుకు చెందిన బీద మస్తాన్‌రావు మాత్రంమళ్లీ తనను రాజ్యసభకు నామినేటెడ్ చేయాలని కోరుతున్నారు. వాస్తవానికి బీద మస్తాన్‌రావు మొదట నుంచి టిడిపికి చెందిన వారే. అయితే..జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన వైకాపాలో చేరి రాజ్యసభకు ఎంపికయ్యారు. ఈ రాజ్యసభ ఎంపిక సందర్భంగా భారీగా సొమ్ములు చేతులు మారాయనే ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో విజయసాయిరెడ్డి ఈయనను వైకాపాలో చేర్పించడానికి తన వంతు ప్రయత్నాలు చేశారు. బీద వైకాపాలో చేరిన తరువాత జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఘోరపరాభవం చెందడంతో ఆయనమళ్లీ తన పాత పార్టీ వద్దకే వచ్చారు. అయితే..ఆయన రాజీనామా చేసే సమయంలో ఆయనకు మళ్లీ రాజ్యసభ సభ్యత్వాన్ని ఇస్తామని హామీ ఇచ్చారని, దాని ప్రకారం మళ్లీ ఆయన సీటు ఆయనకే కేటాయిస్తారంటున్నారు. ఇక ఆర్.కృష్ణయ్య బిజెపిలో చేరతారంటున్నారు. ఆయన ముందుగానే బిజెపిపెద్దలతోమాట్లాడుకుని రాజీనామా చేశారని, ఇప్పుడు ఆయన స్థానంలో వచ్చే సీటును జనసేనకు కేటాయిస్తారని చెబుతున్నారు. జనసేన నుంచి ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు పోటీ చేస్తారంటున్నారు. ఇది ఖచ్చితంగా జనసేనకు ఇస్తారని చెబుతున్నారు.

### రేసులో మహిళా నేత...!

ఇక మోపిదేవి స్థానంలో టిడిపి అధిష్టానం ఎవరిని నియమిస్తుందన్న దానిపై ఆపార్టీలో ఉత్కంఠత నెలకొంది. ఈ సీటు కోసం పదుల సంఖ్యలో నాయకులు పోటీ పడుతున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో సీటు లభించిన వారు, పార్టీ కోసం త్యాగం చేసిన వారికే సీటు ఇవ్వాలని చెబుతున్నా...అది జరిగే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. మాజీ కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, మరో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ ఎంపి గల్లా జయదేవ్, భాష్యం రామకృష్ణ, కనకమేడల రవీంద్రకుమార్, చింతకాయల విజయ్ తదితరులు పోటీ పడుతున్నారు.రాయలసీమకు చెందిన రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేత ఒకరు కూడా పోటీ పడుతున్నారు. అదే విధంగా బీసీ సమాజికవర్గానికి చెందిన మరో నేత కూడా రంగంలో ఉన్నారు. అయితే..వీరిలో అశోక్‌గజపతిరాజు, యనమల రామకృష్ణుడు కుమార్తెలకు, వర్ల రామయ్య కుమారుడికి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చారు. వీరు ముగ్గురు సంతానం ఇప్పుడు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. కనుక వీరికి అవకాశం దాదాపు లేనట్లే. ఇక మాజీ ఎంపి గల్లా జయదేవ్ గత ఎన్నికలకు ముందు రాజకీయాల నుంచి వైదొలిగారు. దీని ప్రకారం ఆయనకు అవకాశం ఉండదు. ఇక పార్టీ కోసం తన టిక్కెట్ త్యాగం చేసిన దేవినేని ఉమామహేశ్వరరావుకు అయితే ఖచ్చితంగా అవకాశం ఇవ్వాలి. కానీ..పార్టీ పెద్దల ఆలోచన ఏమిటో తెలియదు. భాష్యం రామకృష్ణ రేసులో ముందంజలో ఉన్నారు. మాజీ ఎంపి కనకమేడలకూ అవకాశం లేనట్లే..కాగా..వీరు కాకుండా ఓ మహిళకు అవకాశం ఇస్తారనే ప్రచారం సాగుతోంది. అయితే..ఆ మహిళ ఎవరు..? ఏమిటనేది..ఇప్పట్లో తెలిసే అవకాశం లేదు. నామినేషన్ల ముందు ఆమె పేరు బయటకు వస్తుందంటున్నారు. మొత్తం మీద ఒక సీటు కోసం దాదాపు పదిమందికి పైగా పోటీపడుతున్నారు. మరి వీరిలో ఎవరికి దక్కుతుందో చూడాలి.

# గృహ నిర్మాణదారులకు శుభవార్త

● డిసెంబర్ 15 లోగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోండి



**రామచంద్రపురం,నవంబర్ 30 (వార్తాప్రభ) :** రామచంద్ర పురం నియోజవర్గంలో నూతనంగా గృహ నిర్మాణం చేసుకునే లబ్ధిదారులకు ఇది ఒక శుభవార్త. ప్రభుత్వము ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీము మళ్లీ ప్రారంభించింది. ఈ పథకానికి సంబంధించి లబ్ధిదారులు పూరి పాకలో గాని, పెంకుటిల్లు గాని లేదా అద్దె ఇంట్లో ఉంటూ సొంత స్థలం కలిగి ఉన్నవారు, ఇంటి పునాదులు, బేస్మెంట్లు మొదలుపెట్టి పూర్తి చేసిన వారు ఈ పథకానికి అర్హులు. పైన పేర్కొన్న అర్హతలు కలిగి ఉన్నవారు వారి రేషన్ కార్డ్ జిరాక్స్, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు జెరాక్స్, బ్యాంక్ అకౌంట్, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రములు, పొజిషన్ సర్టిఫికెట్ తీసుకుని గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో గాని, లేదా సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో గానీ ఆన్లైన్ నందు లబ్ధిదారుల పేరు, వివరాలు డిసెంబర్ 15 తేదీలోగా నమోదు చేయించుకోవాలని తెలియజేయడమైనది. అర్హులైన లబ్ధిదారులు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీమ్ ని ఉపయోగించుకో వలసిందిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గంగమ్మ గౌరమ్మ నిమర్జన కార్యక్రమానికి ఎమ్మెల్యే కు ఆహ్వానం

● అందజేసిన వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ



**గిద్దలూరు,నవంబర్ 30 (వార్తాప్రభ) :** ఆదివారం నాడు నిర్వహించనున్న గంగమ్మ గౌరమ్మ నిమజ్జన కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారిని ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా భక్తుల చేత ప్రతిరోజు గంగమ్మ గౌరమ్మలకు పూజలు జరిగాయి. ఆదివారం నాడు పొలిపాడ్యమి సందర్భంగా ఉదయం 10 గంటలకు వేణుగోపాలస్వామి దేవస్థానం నుండి కుమ్మరాంకట్ట వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడి నుండి శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానము సమీపంలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేసి ,తదుపరి శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణము నందు మధ్యాహ్నం 12 గంటలకు కార్తిక వనభోజనాలు నిర్వహించబడును .కావున యాదవ బంధు మిత్రులందరూ కుటుంబ సమేతంగా ఎక్కువ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ చల్లా బాల నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నంద్యాల శ్రీనివాసులు, ఓబిలిబోయిన వెంకటయ్య, దారం గురువయ్య, చల్లా రమేష్, బాల గురువయ్య వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పర్యావరణ సైన్స్ కాంగ్రెస్ జయప్రదం చేయండి



**కాకినాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** డిసెంబర్ 3వ తేదిన జిల్లా స్థాయి పర్యవరణ సైన్స్ కాంగ్రెస్ ను జయప్రదం చేయవలసిందిగా జిల్లా విద్యాశాఖధికారి పి.రమేష్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ సంచాలకులు పి.ద్రవంతి ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ మరుయు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో గోడ పత్రిక ను ఆవిష్కరించారు.చెత్త నుంచి సంపద తయారు చేయుట అనే విషయంపై ప్రదర్శన( ఎగ్జిబిషన్), వ్యర్థపదార్థాల పునఃచక్రీయ ప్రక్రియ లేక జీవవైవిధ్యం మృత్తికారోగ్యం అనే విషయంపై పోస్టరు ఆవిష్కరణ నిర్వహించడం జరుగుతుంది. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరక్టర్ పి. నాగేశ్వరరావు, పరీక్షల విభాగం,అసిస్టెంట్ కమీషనర్ కె.రాజశేఖర్, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి ఎమ్.వెంకట్రావు, జిల్లా సైన్స్ అధికారి ఎమ్. శ్రీనివాస్ వినీల్ , ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# టూరిజం చైర్మన్ బాలాజి కి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మొర్రి.పిచ్చయ్య



**గిద్దలూరు,నవంబర్ 30 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించబడిన డాక్టర్ నూకసాని బాలాజి ని శుక్రవారం గిద్దలూరు పట్టణానికి చెందిన హిందీ ఉపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఒంగోలు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో, దుశ్శాలుతో శుభాకాంక్షలు తెలిపారు.

# గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డాక్టర్ వీర్రాజు




**కాకినాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** రాష్ట్రస్థాయిలో 2023-24 సంవత్సరానికి టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూపు సంస్థ మొత్తం వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్, వైద్యుల వారి ప్రతిభ గుర్తించి అందించే టైమ్స్ హెల్త్ ఎక్స్లెంట్ అవార్డు అందుకోవడం తనకు ఎంతగానో బాధ్యతలను పెంచిందని డాక్టర్.బిహెచ్ పిఎస్ వీర్రాజు పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ పార్కు హయాత్ హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా వీర్రాజు అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం నాగమల్లి తోట సెంటర్లో ఉన్న టీం హాస్పిటల్లో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ అవార్డు అందుకోవడం కన్నా తమ ఆసుపత్రుల్లో వైద్యం అందుకుని ఆరోగ్యవంతులుగా వారి వారి ఇళ్లకు వెళ్ళడం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు.ఈ అవార్డు సూర్య గ్లోబల్ ఆసుపత్రి,టీం ఆసుపత్రిలలో తాను పడిన కష్టానికి ఈ అవార్డు దక్కిందన్నారు. ఈ అవార్డు అందుకున్న బాధ్యతతో నిరంతరం ప్రజలకు దగ్గరగా ఉండి సేవలందించస్తానని డాక్టర్ వీర్రాజు తెలిపారు.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు ఆటల పోటీలు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 30 (వార్తాప్రభ) :** డిసెంబర్ 3 వ తేదీ ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే దివ్యాంగులకు ఆటల పోటీలు అప్పనవీడు హైస్కూల్లో ప్రారంభించారు. ఆశా జ్యోతి మానసిక వికలాంగుల విద్యార్థులకు ఆదిత్య మూగ చెవిటి విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, 100 మీటర్ల పరుగు పందెం , బాలురకు బాలికలకు సీనియర్స్ జూనియర్స్ లకు విడి విడిగా నిర్వహించారు. ఈ పోటీలను రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం రవిచంద్ర మోహన్, మానవతా సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు , కృష్ణా జిల్లా ట్రెజరర్ జె వి వి సత్యనారాయణ డైరెక్టర్లు పి వి ఎస్ చలం , ఆశాజ్యోతి, ఆదిత్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బహుమతులను డిసెంబర్ 3 వ తేదీ ఇవ్వనున్నట్లు మారుబోయిన కోటేశ్వర రావు తెలిపారు.

# పేదల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం

● ఎన్టీఆర్ భరోసా ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ల పంపిణీ
● పెన్షనర్ కళ్ళల్లో ఆనంద క్షణాలను మరువలేం
● జిల్లాలో 2,31,127 మందికి రూ. 97.93 కోట్లు పెన్షన్ల పంపిణీ
● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ





**విజయవాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** పేదలకు సామాజిక భద్రత కల్పించి ఆర్థికంగా చేయూతను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని 1వ తేదీ సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు నేరుగా ఇంటివద్దనే పెన్షన్లు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో వేకువజామునే వృద్ధాప్య పెన్షన్ దారుడు దొప్పలపూడి సాంబశివరావు, విభిన్నప్రతిభావంతుల పెన్షన్ దారులు గౌరినేని శ్రీలేఖ, మొక్కపాటి సత్యశ్రీ ల ఇంటి తలుపు తట్టి పెన్షన్ సొమ్మును అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద బలహీన వర్గాలకు చెందిన వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 2,31,127 మంది లబ్ధిదారులకు రూ.97.93 కోట్లు పెన్షన్లను ఒకరోజు ముందుగానే అందజేస్తున్నట్లు తెలిపారు. సాధారణ భద్రత పెన్షన్ల కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామన్నారు. వేకువజామునే లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పింఛన్లను నగదు రూపంలో వారికి అందజేస్తున్నప్పుడు లబ్ధిదారుని కళ్ళలో చూసిన ఆనందక్షణాలను ఎప్పటికి మ-రువలేనన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు తమకు మ్యాప్ చేసిన లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి పెన్షన్ మొత్తం అందించినట్లు తెలిపారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారిపై నిజమైన ప్రేమ, చిత్తశుద్ధితో ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసాను అందిస్తుందన్నారు. పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వారికి పెన్షన్లు మంజూరుచేస్తామని అదే విధంగా గతంలో వివిధ కారణాల వల్ల పెన్షన్లు నిలిచిపోయిన వారి జాబితాను పునఃపరిశీలించి అర్హత కలిగిన ప్రతిఒక్కరికి పెన్షన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె. శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కాకి దేవమాత, ఎంపీడీఓ సునీతశర్మ, తహశీల్దార్ వై.వెంకటేశ్వరావు, మండల విస్తరణ అధికారి వి. మనోజ్, పంచాయితీ కార్యదర్శి వైఎస్ భాగ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యం విలువను తెలుసుకుని నడుచుకోవాలి

● సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ● టాప్ హాట్స్ అండ్ టెయిల్ కోట్స్ పుస్తకావిష్కరణ



**విశాఖపట్నం,నవంబర్ 30 (వార్తాప్రభ) :** సత్యం ఎంతో గొప్పదని దీని విలువను తెలుసుకొని నడుచుకోవాలని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ అన్నారు. శనివారం ఉదయం ఏయు హిందీ విభాగం సమావేశ మందిరంలో డాక్టర్ ప్రయాగ మురళి మోహనకృష్ణ రచించిన టాప్ హాట్స్ అండ్ టెయిల్ కోట్స్ అంగ్లాగ్రంధాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేల సంవత్సరాల క్రితమే భారతదేశానికి వచ్చిన విదేశీ యాత్రికులు మన దేశం సత్యానికి ఇచ్చే విలువను గుర్తించి వారు ఇదే విషయాన్ని గ్రంధాలలో పొందుపరిచారన్నారు. భాషలు ఎన్ని అయినా నేర్చుకోవచ్చునని అదే సమయంలో ఇతర భాషలపై పెత్తనం చేయడం సరికాదన్నారు. ఇతరుల అభిప్రాయాన్ని గౌరవించడం అవసరమన్నారు. భాషాపరంగా ఎదురైన కొన్ని అవరోధాలు, తన జీవితంలోని పలు సంఘటనలను ఈ సందర్భంగా వివరించారు. పుస్తక రచయితను అభినందించి పుస్తకం పై తన అభిప్రాయాన్ని తెలియజేశారు. కాకినాడ శ్రీ పీఠాధిపతి శ్రీ శ్రీ స్వామి పరిపూర్ణానంద సరస్వతి మాట్లాడుతూ భారతీయుల గొప్పదనాన్ని విదేశీయులు చూసే పరిస్థితి నేడు దేశంలో ఉందన్నారు. బుద్ధి బలంగా ఉండాలని ఇది బలహీనపడితే మనపై దాడులు పెరుగుతాయని చెప్పారు. అబద్ధాన్ని నిజం అనిపించే విధంగా ప్రచారాలు చేయడం ఇటీవల కాలంలో పెరిగిపోయిందని చెప్పారు. మన భాషని, సంస్కృతిపై వేరొకరు ఆదిపత్యం చూపడం ఎంత మాత్రం తగదని అన్నారు. మాతృభాషా ఉద్యమాలు, తెలుగు సంఘాలు భాషా పరిరక్షణకు వారు పడుతున్న తపన, చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని చెప్పారు. ప్రపంచీకరణ పేరుతో భారతీయులపై విభిన్న అంశాలను రుద్దడం జరుగుతోందని చెప్పారు. సభాధ్యక్షులు, రాజ్యసభ పూర్వ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ఖచ్చితమైన అభిప్రాయాలు కలిగిన వ్యక్తిగా డాక్టర్ ప్రయాగ మురళీమోహన్ కృష్ణ తనకు సుపరిచితులని చెప్పారు. విదేశాలకు వెళ్లిన ఈ దంపతులు తమ సంస్కృతిని ఎప్పుడు విడువలేదని గుర్తు చేశారు. నిజాయితీగా రాసిన పుస్తకంగా ఇది నిలుస్తోందని చెప్పారు. విదేశీ వ్యామోహం, వారు చెప్పినదే విని బతకాలి అనే విధానాలను తనదైన శైలిలో నిర్మొహమాటంగా ఈ పుస్తకంలో వివరించిన విధానాన్ని అభినందించారు. నేడు విశ్వ గురువుగా భారత్ నిలుస్తోందని చెప్పారు. గతంలో బానిస మనస్తత్వం ఉండేదని, నాటి దుస్థితి నుంచి నేటి సుస్థితికి దేశ పరిస్థితి మారిందని గుర్తు చేశారు. భారతీయుల ఆత్మను ఆవిష్కరించిన పుస్తకంగా ఇది నిలుస్తుంది అని చెప్పారు. అమెరికా నుంచి వచ్చిన సన్యాసి రామ్ మాట్లాడుతూ తన అనుభవాలను ఈ పుస్తకంలో రచయిత వివరించారని చెప్పారు. ప్రతి వ్యక్తి తనకు తాను నిజాయితీగా ఉండడం ఎంతో ప్రధానమని అన్నారు. పుస్తక రచయిత డాక్టర్ ప్రయాగ మురళీమోహన కృష్ణ మాట్లాడుతూ శరీర వర్ణం ఆధారం గా వ్యక్తులను చూడటం ఎంత మాత్రం సరికాదన్నారు. కార్యక్రమంలో పుస్తక సంపాదకులు శశికళ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత డాక్టర్ ప్రయాగ మురళి మోహనకృష్ణ దంపతులను, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ దంపతులు సత్కరించి నూతన వస్త్రాలతో గౌరవించారు. కార్యక్రమంలో ఆచార్య వి.బాల మోహన్ దాస్, ఆచార్య వి. ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ చేస్తున్న వెటర్నరీ జిల్లా అధికారి పబ్బ నారాయణకు ఘన సత్కారం..



**పెద్దపల్లి,నవంబర్ 30 (వార్తాప్రభ) :** పశు సంవర్ధక శాఖ జిల్లా కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి పబ్బ నారాయణ కి అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్ ల ఆధ్వర్యంలో పూలమాల శాలువా, వారి చిత్రపటంతో కూడిన జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖకు యాదవులకు కురుమలకు అవినాభావ సంబంధం ఎంతో గొప్పదని యాదవులకు కురుమలకు ఉద్యోగ బాధ్యతలలో భాగంగా వారు అందించే సేవా కార్యక్రమాలు మేము ఉపయోగించుకునే విధంగా ఉపయోగకరంగా ఉండడమే కాకుండా మీ సలహా సూచనలతో మా పశుపోషణను వృద్ధి చేసుకోవడం జరుగుతుందని అన్నారు. పదవి విరమణ కార్యక్రమాలలో మమ్మల్ని భాగస్వాములను చేయాలని మిమ్మల్ని సత్కరించుకునే అవకాశాన్ని మాకు ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు. ఇంతకాలం మా కులవృత్తులకు సేవ చేసినందుకు మిమ్మల్ని గౌరవించుకునే అవకాశం ఈ సందర్భంలోనే వస్తుందని మంచి సేవలందించిన పబ్బ నారాయణ కి వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని మంచి సంతోషాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నామని ఎంతో ఓపికతో వారి బాధ్యతలను జిల్లాలో నిర్వహించారని అన్నారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిలు కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, కమాన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజకుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, యువజన ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజ్ యాదవ్, నర్ల అంజయ్య యాదవ్ పర్స సమ్మయ్య యాదవ్, రాజ్ కుమార్ యాదవ్ సురేష్ యాదవ్ మహేష్ యాదవ్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో జ్యోతిరావు పూలే స్మృతి వనం తక్షణమే నిర్మించాలి

● అమరావతి లోనే బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి ● కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ చైర్మన్ శౌంరి నాగ రాజు



**పెడన,నవంబర్ 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో జ్యోతిరావు పూలే స్మృతి వనం నిర్మాణం కోసం అమరావతిలో 20 ఎకరాల కేటాయించి తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించా లని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి చైర్మన్ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు శౌంరి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు అయన శనివారం ఒక ప్రకటన విడుదల చేసారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో అమరావతి రాజధాని ప్రాంతంలో మహాత్మ జ్యోతిరావు పూలే స్మృతి వనం నిర్మాణానికి 20 ఎకరాలను కేటాయిస్తామని అక్కడ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని కానీ చంద్రబాబు నాయుడు ఆ హామీను నెరవేర్చలేదని తర్వాత అధికారంలో వచ్చిన వైసీపీ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదని అన్నారు. అమరావతిలో వున్న స్థలాలను వైద్యశాలలకు విద్యా సంస్థలకు కేటాయిస్తున్నారని, కానీ మహాత్మ జ్యోతిరావు పూలే స్మృతి వనం నిర్మాణానికి ఎందుకు స్థలం కేటాయించలేదని నాగరాజు అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 20 ఎకరాల్లో నిర్మాణాన్ని చేపట్టాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని నాగరాజు హెచ్చరించారు. అమరావతి రాజధాని లో విద్యా సంస్థలకు వైద్య సంస్థలకు కోట్లాది రూపాయలు విలువ చేసే స్థలాలను అప్పనంగా అందజేస్తున్నారని గొప్ప సంఘసంస్కర్త బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే స్మృతి వనం నిర్మాణానికి ఎందుకు స్థలం కేటాయించడం లేదని నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలు పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కూటమి ప్రభుత్వం తక్షణమే భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. బీసీ స్టడీ సర్కిల్ కూడా అమరావతిలోనే ఏర్పాటు చేయాలని నాగరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నష్టపోయిన అన్నదాతలను ఆదుకోండి

● నష్టపరిహారం అందాల్సిన వారికి వెంటనే అందజేయండి ● జిల్లా సమీక్ష సమావేశంలో నియోజకవర్గ సమస్యల ప్రస్తావన ● ఏపీ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**నందిగామ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** గతంలో సంభవించిన అధిక వర్షాలు, వరదలకు నందిగామ నియోజకవర్గంలో అన్నదాతలు పూర్తిగా నష్టపోయారని, వారిని తక్షణమే ఆదుకోవాలని ఏపీ విప్,నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం విజయవాడ జలవనరుల శాఖ కార్యాలయం రైతు శిక్షణ కేంద్రం భవనంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా సమీక్ష సమావేశం (డీఆర్సీ)లో ఎంఎల్ఏ సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో సంభవించిన విపత్తుతో మునేరు వరదతో నందిగామ నియోజకవర్గంలో పంటపొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. రైతంగం తీవ్ర నష్టాల పాలయ్యారని తెలిపారు. ఇళ్లు దెబ్బతిన్న కొందరికి ఇంకా నష్టపరిహారం అందాల్సిన వారికి పరిహారం అందజేయాలని కోరారు. ప్రత్యేకించి దెబ్బతిన్న ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు చేసి రైతులకు వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కలక్టర్ లక్ష్మీషా మరియు ఎన్టీఆర్ జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గుండె నొప్పి తో వీఆర్వో మృతి



**పెనుగంచిప్రోలు,నవంబర్ 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూన్న తోటచర్ల గ్రామ వీఆర్వో నరసింహారావు (39)మృతి చెందారు.శనివారం ఉదయం నుంచి తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఉండగా గుండె నొప్పి రావటంతో 108 సహాయంతో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి కీ కార్యాలయం సిబ్బంది. తరలించగా మృతి చెందినట్లు నిర్ధారణ చేసిన నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు. తోటచర్ల గ్రామంలో వీఆర్వో విధులు నిర్వహిస్తున్న నరసింహారావు మృతి తో గ్రామం లో విశాదచాయలు అలుముఖున్నాయి.

# కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ..





**పెనుగంచిప్రోలు,నవంబర్ 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజామునండి లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న కూటమి ప్రభుత్వం. రేపు ఆదివారం సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేస్తుండడంతో పింఛన్ లబ్ధిదారులు ఆనందంవ్యక్తం చేస్తున్నారన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల. వెంకట సీతారామయ్య. గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్ . బిజెపి మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# 95% పింఛన్ పంపిణీ

ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,నవంబర్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో 95 శాతం పింఛన్ పంపిణీ శనివారం జరిగినట్లు ఎంపీడీవో చిన్న రాట్నాలు మీడియా సమావేశం తెలియజేశారు. 81 45 లబ్ధిదారులకు 3,40,16,500 రూపాయలు ప్రతి నెల అందిస్తున్నట్లు ఆయన చెప్పారు.

# కాకా కుటుంబీకులు సమాజ సేవకులు!!

● చిరునవ్వులు చిందించే "ఎంఎల్ఏ వివేక్"కు జన్మదిన శుభాకాంక్షలు ● రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**కాకా వెంకటస్వామి కుటుంబీకులు సమాజ సేవకులు అని కొనియాడారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో చెన్నూరు శాసనసభ్యులు వివేక్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు ఎమ్మెల్యే. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాకాల గోవర్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. చిరునవ్వులు చిందించే "ఎంఎల్ఏ వివేక్"కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున్, కాల్వ లింగస్వామి, పెద్దెల్లి ప్రకాష్, మహంకాళి స్వామి, దీటి బాలరాజు, తిప్పారపు శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, నర్సింగ్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** లక్ష్మీదేవిపల్లి మండలం హమాలికాలోని యంపిపియస్ పాఠశాలలో శ్రీనగర్ కాలని నివాసి అక్రమ్ హుస్సేన్ అండ్ సన్స్ వారి ఆర్థిక సాయంతో 1 తరగతి నుండి 5వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బానోత్ భద్రమ్మ , ఉపాధ్యాయురాలు దొడ్డ రాజేశ్వరి మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ తుంపిరి వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి "బస్తీ బాట"



**శేరిలింగంపల్లి,నవంబర్ 30 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజక వర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఖజాగూడ లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో సమస్యలను కార్పొరేటర్ దృష్టికి ఖాజాగూడ కాలనీ వాసులు తీసుకొని రాగా వారు తక్షణమే స్పందించి అక్కడే ఉన్న జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారులతో ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు.వెంటనే కొత్త భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ పనులను మరియు సీసీ రోడ్డులు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.గత నాలుగేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కృషి చేయడం నా ధ్యేయం" అని తెలిపారు.ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని స్థానికులకు హామీ ఇచ్చారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం నరేంద్ర రెడ్డి,జిహెచ్ఎంసి ఏఈ రషీద్, ఎలక్ట్రికల్ ఏఈ లిఖిత,రంగారెడ్డి జిల్లా అర్బన్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,కాలనీ వాసులు భారతి భాయి,నిర్మల,జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి,సూపర్వైజర్ పవన్,మహేష్ రెడ్డి,స్థానిక నేతలు,సీనియర్ నాయకులు,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన "శంభుకింకిణి" నృత్యోత్సవం

**శేరిలింగంపల్లి,నవంబర్ 30 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో పద్మకల్యాణ్ నేతృత్వం లో "శంభు కింకిణి" నృత్యోత్సవం నిర్వహించడం జరిగింది.అరుణ స్వరూప్ కూచిపూడి నృత్య ప్రదర్శనలో మండోదరి శబ్దం,ఎంతచక్కని వాడే,జావళి ,డెబీజాని బసు కథక్ నృత్య ప్రదర్శనలో శివ స్తుతి,తీన్ తాల్,తుమ్రి,తులసి దాస్ భజన్,శ్రోబన మిత్ర దాస్ మణిపురి నృత్య ప్రదర్శనలో సెలబ్రేషన్ అఫ్ లైఫ్ అండ్ వుమెన్ వుడ్ మరియు కుమారి సాయి మనస్విని ఆంధ్రనాట్యం ప్రదర్శన తో కళాకారులందరూ ఎంతగానో అలరించారు.వీరందరికి డాక్టర్ రత్న అస్సోసియేటివ్ ప్రొఫెసర్ తెలుగు యూనివర్సిటీ,మధు ప్రోగ్రాము ఎగ్జిక్యూటివ్,దూరదర్శన్,డాక్టర్ రుద్రవరం సుధాకర్ అస్సోసియేటివ్ ప్రొఫెసర్,తెలుగు యూనివర్సిటీ,రొయ్యూరు శేషసాయి బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రదర్శించిన కళాకారులను అభినందించారు.



# రేగళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** లక్ష్మీదేవిపల్లి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార మండలం లోని రేగళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తుందని, ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేసారు, రైతు పండుగ సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలియజేసారు, అధికారు రైతులకు ఇబ్బందిలేకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని ఆదేశాలు జారిచేసినారు, అనంతరం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లాడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తుందని, బోనస్ పొందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తెలియజేసారు, రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించటం జరిగినది కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందగలరని తెలియజేసారు, ఇప్పటికే పెనగడప మరియు చాతకొండ ధాన్యం కొనుగొలు కేంద్రాల లో ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ ను వారి ఖాతలలో జమచేయటం జరిగినది అని తెలియజేసారు, ప్రభుత్వ మద్దతు దర "%ూ%" గ్రేడ్ కు రూ. 2320/- అలాగే "ఎ" గ్రేడ్ ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర రూ.2300/- లుగా ఉంటుందని ఇదికాక సన్నరకం ధాన్యంనకు ప్రభుత్వం అధనంగా రూ. 500/- క్వింటాకు బోనస్ ఇస్తుందని, రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగొలు కేంద్రాలలో ధాన్యం ను అమ్మి మద్దతు దరను పొందాలని, తప్పని సరిగా నిబందనల ప్రకారం ధాన్యం యొక్క తేమ శాతం 17% లో ఉండే లాగ రైతులు జాగ్రతలు తీసుకోవాలని తెలియజేసారు. రైతులు కూడ సిబ్బందికి సహకారించాలని అన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఎవో రాకేష్, సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, కంటెం సత్యనారాయణ, లక్ష్మిదేవిపల్లి మండల ఎస్ఐరమణ రెడ్డి, టిపిసిసి సభ్యులు నాగ సీతరాములు రైతులు పాల్గోన్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** వార్త ప్రభ ప్రతినిధి, కలెక్టరేట్, ధరణి పెండింగ్ దరఖాస్తుల ను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, పీఎం కూసుమ్ పథకం,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అధినం కలెక్టర్ విద్యా చందన తో కలసి ఆర్డీవోలు, తాసిల్దారులు, జిల్లా అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధరణి మాడుల్స్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియర్ చేయాలి అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్ని మండల తహసీల్దార్లను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు.పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించుకొని పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు ఏకారణములు చేతపరిష్కరింపబడలేదో తగిన లిఖితపూర్వక సమాచారాన్ని పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటాఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట అదనపు కంప్యూటర్లు, అదనపు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకొని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసుకొని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపిక యాప్ ద్వారా పరిశీలన చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించాల్సిందిగా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ కు సూచించారు.పీఎం కుసుమ్ (ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్) పథకం కింద మహిళా సమాఖ్య ద్వారా 1 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు జిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్ కు ఐదు కిలోమీటర్ల పరిధిలో అనువైన ప్రభుత్వ స్థలమును విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో గుర్తించాలని అధికారులను ఆదేశించారు.ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపనకు స్థలం గుర్తింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.

# "జీడికే ప్రెస్ క్లబ్" ఏర్పాటుకు రంగం సిద్ధం!!

● పారిశ్రామిక ప్రాంతంలో ముచ్చటగా మూడవ క్లబ్ ● ఏళ్లు గడుస్తున్న అప్లికేషన్లకు నో ఎంట్రీ పాస్ ● సివిల్స్ ఎగ్జామ్స్ కన్నా ఆ క్లబ్ ఎంట్రెన్స్ వెరీ టఫ్ అటా ● విసిగిన వర్కింగ్ జర్నలిస్టుల నిర్ణయం ● ఎన్ని అడ్డు పుల్లలు వేసిన క్లబ్ ఏర్పాటు ఆగదట

**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**"జీడికే ప్రెస్ క్లబ్" ఏర్పాటుకు రంగం సిద్ధం అయినట్లు విశ్వసనీయ సమాచారం. పారిశ్రామిక ప్రాంతంలో ముచ్చటగా మూడవ క్లబ్ ఏర్పాటుకు సీనియర్, జూనియర్ వర్కింగ్ జర్నలిస్టులు పథకం రచించినట్లు వినికిడి. ఏళ్లు గడుస్తున్న క్లబ్బులలో ఇచ్చిన అప్లికేషన్లకు "నో ఎంట్రీ పాస్" లభించడంతో విసిగి వేసారిన వర్కింగ్ జర్నలిస్టులు గట్టి నిర్ణయం తీసుకున్నట్లు, ఎవరు ఎన్ని అడ్డు పుల్లలు వేసిన క్లబ్ ఏర్పాటు ఆగదు అని ఇటీవల జరిగిన సమావేశంలో నిర్ణయించుకున్నట్లు సమాచారం. సివిల్స్ ఎగ్జామ్స్ కన్నా ఆ క్లబ్ ఎంట్రెన్స్ వెరీ టఫ్ అటా. ఏంటో ఆ క్లబ్ స్పెషాలిటీ మరి అని కొందరు ఆవేశంతో ఊగిపోతూ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారట. చూద్దాం ఎలాంటి ఆటంకం లేకుండా క్లబ్ ఏర్పాటు జరుగుతుందా!! లేదా!!.




# పేదల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

● శాసనసభ్యులు అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,నవంబర్ 30 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కి చెందిన సాయి కార్తీక్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి.ఎం.ఆర్.ఎఫ్ %ు%ఎల్.ఓ.సి ద్వారా మంజూరైన 1,00,000/- ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సి.ఎం.ఆర్.ఎఫ్ %ు%ఎల్.ఓ.సి మంజూరి పత్రాన్ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ రావు,ప్రసాద్,పోతుల రాజేందర్,సత్యనారాయణ, వెంకటేష్ యాదవ్,చాట్ల రవి, మహేందర్ రెడ్డి,కోట శ్రీనివాస్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.



# పాద చారులకు అసౌకర్యం కలిగించే ఆక్రమణల తొలగింపు

**శేరిలింగంపల్లి,నవంబర్ 30 (వార్తాప్రభ):**కీలకమైన రహదారిలో ట్రాఫిక్కు అంతరాయం కలిగించేలా...పాదచారులకు అసౌకర్యం కలిగించేలా పుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక అధికారులు శనివారం తొలగించారు...శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు...హెచ్సీయూ డిపో నుంచి గుల్మోహర్ కూడలి వరకు..సుమారు రెండు కిలోమీటర్ల మేర... ఫుట్పాతులపై ఉన్న 40కి పైగా చిరు వ్యాపారాలను అధికారులు తొలగించారు ...ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తే సహించ బోమని అధికారు లు స్పష్టం చేశారు.. ఇకపై ప్రతి శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ..ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ వెంకటరమణ,టీపీఎస్ రవీందర్,జి షాన్ లు తెలిపారు..



# హైదరాబాద్

## ఆదివారం "అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ" తరగతులు!!

● ఒకటి, మూడు, ఐదవ సెమ్ విద్యార్థులు హాజరు కావాలి ● గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆదివారం అనగా డిసెంబర్ ఒకటవ తేదీన "అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ" తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్బారావు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించే కౌన్సిలింగ్ తరగతులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలకు చెందిన ఒకటి, మూడు, ఐదవ సెమిస్టర్ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కావాలి అని పిలుపునిచ్చారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి!!

● సమాజం గౌరవించేలా సేవలు చేయాలి
● పక్షపాతం లేకుండా... పారదర్శకత చూపాలి
● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి అని కానిస్టేబుళ్ళకు సూచించారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ శాఖకు ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్న 548 మంది పోలీస్ కానిస్టేబుళ్ళకు నియామక ఉత్తరువు పత్రాలను అందజేశారు సీపీ. ఈ సందర్భంగా సీపీ వారికి పలు సూచనలను చేశారు. సమాజం గౌరవించేలా సేవలు చేయాలి అని తెలిపారు. పక్షపాతం లేకుండా... పారదర్శకత చూపాలి అని అన్నారు.

## కిరణ్ కుమార్ గండికోట ఔదార్యం..

● ఫుట్ పాత్ పై జీవనం సాగిస్తున్న పేదలకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం పట్టణంలో అనాథలకు కిరణ్ మెగా ఈవెంట్స్ ఆర్గనైజర్ గండికోట కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఫుట్ పాత్ పై జీవనం సాగిస్తున్న పేదలకు 150 దుప్పట్లు, 50 స్వెటర్లు ఉచితంగా పంపిణీ చేశారు. చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్భాగ్య పేదలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో వీటిని అందించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చదలవాడ సూరి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు

## రాజు పండగను ఘనంగా నిర్వహించిన సొసైటీ చైర్మన్ మండే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** వ్యవసాయంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం కు మొదటి స్థానం రైతుదే అని సొసైటీ చైర్మన్ మండే వీర హను మంతరావు అన్నా రు చుంచుపల్లి మం డలంలోని హౌసింగ్ బోర్డు లోగల కొత్తగూడెం సహకార సంఘ కార్యాలయంలో అధ్యక్షులు మండె వీరహనుమంతరావు ఆధ్వర్యంలోలిరైతే రాజు పండగనులి ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లడతూ, తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్ఠత్మాకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఒకే దఫాలో 2 లక్షల రూపాయలు రుణమాఫీ మరియు ధాన్యం కొనుగోలు లొ క్వింటకి 500 రూపాయల బోనస్ ను ఇస్తున్న ముఖ్యమంత్రి, వ్యవసాయ సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావులను రైతుల తరుపున ధన్యవాదములు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్రం ధాన్యం పండించటంలో దేశం లో మొదటి స్థానం లో ఉందని, సంఘం ధ్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలు 12 ప్రారంబించామని, ధాన్యం అమ్మిన రైతులకు మద్దతు ధర తో పాటు బోనస్ కూడా చెల్లించమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సొసైటి సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు జోనేబోయిన వెంకటేశ్వర్లు, గోసుక కోటేశ్వర రావు తదితర రైతులు పాల్గోన్నారు.

# ఎడిటోరియల్

## అయ్యన్న కొడుకు పెద్దల సభలోకి ?

ఉన్నత విద్యావంతుడిగా ఉన్న విజయ్ ఎంపీగా పార్లమెంట్ లో అడుగు పెట్టాలని చూస్తున్నారు. ఆయన తన మనసులో అభిప్రాయాన్ని కూడా పలుమార్లు ఈ విధంగానే వ్యక్తం చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా నర్శీపట్నం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ స్పీకర్ గా ఉన్న సీనియర్ మోస్ట్ లీడర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ కి జాక్ పాట్ తగుతోందా అంటే అవును అని ప్రచారం అయితే ఉంది. ఆయనను కోరి మరీ పెద్దల సభకు పంపిస్తున్నారు అని అంటున్నారు.టీడీపీకి దక్కే రెండు ఎంపీ సీట్లలో ఒకదానిని బీసీలకు ఇవ్వాలని చూస్తున్నారని టాక్. అది కూడా ఉత్తరాంధ్రాకు కేటాయిస్తారని తెలుస్తోంది. తొలుత ఈ సీటుని విజయనగరం జిల్లాకు చెందిన కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు ఇవ్వాలని ఆలోచించినా ఆయనను గవర్నర్ గా పంపించాలని టీడీపీ అధినాయకత్వం డిసైడ్ చేసినట్లుగా తెలుస్తోంది.దాంతో ఆ సీటుని బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన అయ్యన్న కుటుంబం నుంచి భర్తీ చేస్తారని అంటున్నారు. లోకేష్ కి అత్యంత సన్నిహితుడుగా ఉంటూ ఆయన యంగ్ టీం లో మెంబర్ గా కొనసాగుతున్న విజయ్ కి 2024 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి ఎంపీగా టికెట్ దక్కాల్సి ఉంది. అయితే కూటమిలో పొత్తుల సమీకరణలు కుదరకపోవడంతో ఆయనని అలా పక్కన పెట్టాల్సి వచ్చింది.ఉన్నత విద్యావంతుడిగా ఉన్న విజయ్ ఎంపీగా పార్లమెంట్ లో అడుగు పెట్టాలని చూస్తున్నారు. ఆయన తన మనసులో అభిప్రాయాన్ని కూడా పలుమార్లు ఈ విధంగానే వ్యక్తం చేశారు. ఇపుడు ఆయనకు ఆ అవకాశాన్ని కల్పించాలని పార్టీ భావిస్తోంది అని అంటున్నారు.రాజ్యసభకు మూడు సీట్లు ఉంటే ఒకదానిని జనసేనకు ఇచ్చి మిగిలిన రెండింటినీ టీడీపీ తీసుకుంటుందని చెబుతున్నారు. టీడీపీ ఒక సీటుని ఓసీకీ మరో సీటుని బీసీకి ఇవ్వడం ద్వారా సామాజిక న్యాయాన్ని పాటించాలని చూస్తోంది.ఇక బీసీ నేతగా సీనియర్ గా ఉన్న యనమల రామక్రిష్ణుడు కూడా రాజ్యసభ కోసం చూస్తున్నరు. అయితే ఆయన ఎమ్మెల్సీ పదవీ కాలం ఇంకా ఉంది. దాంతో ఆయనను 2026లో ఏర్పడే ఖాళీల నుంచి పెద్దల సభకు పంపిస్తారు అని అంటున్నారు. మొత్తానికి చూస్తే ఉత్తరాంధ్రకు బీసీకి ఇచ్చే కోటాలో కచ్చితంగా విజయ్ పేరు ఉంటుందని అంటున్నారు.ఇక మంత్రిగా ఈసారి అవకాశం దక్కుతుందని భావించిన అయ్యన్న స్పీకర్ పదవితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దాంతో ఆయనకు పార్టీ ఈ విధంగా న్యాయం చేసినట్లుగా ఉంటుందని కూడా అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే ఉత్తరాంధ్రా నుంచి టీడీపీ తరఫున రాజ్యసభకు వెళ్ళిన వారు ఇటీవల కాలంలో అయితే ఎవరూ లేరని అంటున్నారు.గతంలో చాలా మంది రాజ్యసభ కోసం ప్రయత్నం చేసినా కుదరలేదు. ఇపుడు మాత్రం టీడీపీ ఈ చాన్స్ ని కోరి ఇవ్వాలని అనుకుంటోంది. కూటమికి భారీ మెజారిటీ ఇచ్చి అక్కున చేర్చుకున్న ఉత్తరాంధ్రకు పెద్దల సభలో వాయిస్ ఉండాలని పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం విజయ్ కి ప్లస్ పాయింట్ అవుతుంది అని అంటున్నారు. అన్నీ అనుకూలిస్తే ఆయనే పెద్దల సభలో రేపటి ఎంపీ అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## పి ఎస్ ఆర్ సి ఎమ్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లోసాంకేతిక క్లబ్ ప్రారంభం



**విజయవాడ పశ్చిమ నవంబర్ 30, (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట పొట్టి శ్రీరాములు చలవాది మల్లిఖార్జున రావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలోని యం.సి.ఏ విభాగం వారు నూతనంగా సాంకేతిక క్లబ్ ని శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం యం.సి.ఏ మొదటి. రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కోరకుఏర్పాటుచేశారు. ఈ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశం సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవటంమరియు సృజనాత్మిక ఆచోచనలతో సమస్యలను పరిష్కరించటం, ప్రాజెక్టుల ద్వారా విద్యార్థుల మేధస్సునుప్రేరేపించడం మరియు నూతనంగా వస్తున్న కొత్త సాంకేతికతలను నేర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్డాక్టర్ యస్.సరవన కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్)- డాక్టర్ కె. సురేష్ బాబు , వైస్ప్రిన్సిపాల్(అకడమిక్స్)డాక్టర్ ఎ. పతంజలి శాస్త్రి , డాక్టర్ ఎ. శ్రీనివాసరావు (ఐ.క్యూ.ఏ.సి) కంట్రోలర్అఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ యస్. మణికంఠ , సాంకేతిక క్లబ్ కోర్డినేటర్ కోరాడ శిరీషా , యం.సి.ఏ.విభాగం వారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులు-సన్నజాజులు

కన్నవారే పిల్లలకు
భవితను దిద్దే గురువులు
బోధించే గురుదేవులు
బ్రతుకున మార్గదర్శకులు
ఆదిలోనే బాలలకు
సంస్కారము నేర్పాలోయ్!
లోకమే తెలియని వారు
మంచి దారి చూపాలోయ్!
ముద్దులొలుకు చిన్నారులు
ఘనమైన గర్భఫలాలు
అమ్మానాన్నల ఆస్తులు
మంచికి వారే దోస్తులు
భగవంతుని స్వరూపులు
వారితో వెట్టిచాకిరి
ఎన్నడు చేయించరాదు
బాల్యాన్ని దోచరాదు
నింగిని ఎగిరే ఖగములు
స్వేచ్ఛగా బ్రతుకు జీవులు
సందడి చేసే పిల్లలు
ఆకసాన హరివిల్లులు
పిల్లలు లేని సదనాలు



పాడుబడిన భవనాలు
వారితోనే సంతసము
తలపించు స్వర్గధామము
సన్నజాజి కుసుమాలు
అవనిలోన చిన్నారులు
అందానికి ఆనవాలు
అమూల్యమే! జీవితాలు
వారి నోట ముత్యాలు
జాలువారును సత్యాలు
పిల్లల జీవితాలతో
ఆడరాదోయ్! ఆటలు

-గద్వాల సోమన్న,
9966414580

## శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి విభూది అభిషేకాలు

### నేటి నుండి ఆలయంలో చండీ హెూమం, మహా కుంభాభిషేకం

**విజయవాడ పశ్చిమ నవంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో భీమనవారి పేట కొండప్రాంతంలో ఉన్న శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి కార్తీక మాస త్రయోదశి ఉపరి చతుర్దశి ప్రదోషకాలంలో విభూది అభిషేకం ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శాస్త్రి, సహ అర్చకులు నాగ వెంకట పవన్ కుమార్ చేతులు మీదుగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం స్వామి వారికి పంచామృతాలు వివిధ రకాల పండ్ల రసాలతో విభూది వంటి వాటితో అభిషేకాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసం స్వామి వారికి ఈ అభిషేకాలు నిర్వహించడం అనుమతిగా వస్తుందని





తెలిపారు, నిత్యం ప్రతిరోజు సాయంకాల ప్రదోషకాలంలో ఆకాశదీప కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు, స్వామివారికి నిత్యం కైంకర్యాలు ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని అన్నారు, ప్రతిరోజు ఒక్కో ద్రవ్యముతో స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తూ దాని యొక్క తాత్పర్యాన్ని భక్తులకు వివరించడం జరుగుతుందని తెలిపారు, శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా అభిషేక కార్యక్రమాలు సాయంకాలం ప్రదోష కాలంలో విభూది అభిషేకం అనంతరం సహస్ర దిపోత్సవం మరియు కోటి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించామని తెలిపారు, డిసెంబర్ ఒకటో తేదీన చండీ హెూమం, స్వామి వారికి మహా కుంభాభిషేకం, అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడిందని తెలిపారు, ఈ,కార్యక్రమానిర్వహణ ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో వచ్చినటు వంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూ మార్గం గుండా స్వామివారి దర్శన అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు,

## సామాజిక సేవ చేసినప్పుడే మానవ జీవితానికి సార్థకత

● ఎస్ కే పి వి హిందూ హైస్కూల్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి, కారస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య




**విజయవాడ పశ్చిమ నవంబర్ 30:(వార్తా ప్రభ ప్రతినిధి)**తమకు కలిగినంతలోనే సమాజానికి సేవ చేసినప్పుడే జీవితానికి సార్థకత కలుగుతుందని ఎస్ కె పి వి హిందూ హై స్కూల్స్ కమిటీ జనరల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య అన్నారు. యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ అమెరికా నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న చిట్టూరి ఆనందరామ సుధాకర్, కేం బ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న చిట్టూరి నాగేంద్ర కుమార్ ఆత్మీయ అభినందన సత్కార సభ కేబీఎన్ కళాశాలలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లయ్య మాట్లాడుతూ ఆనంద్, నాగేంద్ర ఇద్దరూ తమ పెద్దల వారసత్వాన్ని అందిపుచ్చుకొని హిందూ హై స్కూల్స్ కమిటీ పక్షాన వేలాది మంది విద్యార్థులకు సేవ చేశారని కొనియాడారు. ఉన్నతమైన వ్యక్తిత్వం పటిష్టమైన ప్రణాళిక వారిద్దరిని వ్యాపార రంగంలోనూ, సేవా రంగంలోనూ ఉన్నత స్థానంలో నిలబెట్టాయన్నారు. కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ తూనుగుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఆనంద్, నాగేంద్ర చేసిన నిర్విరామ సేవకు ప్రతిఫలంగా గౌరవ డాక్టరేట్ లభించింది అన్నారు. హిందూ హై స్కూల్ కమిటీ ప్రెసిడెంట్ టి. శేషయ్య, ట్రెజరర్ బాబా విజయ్ కుమార్ పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ డాక్టర్ ఎస్ మణికంఠ కూడా ఆనంద్, నాగేంద్ర చేసిన సేవలను ప్రశంసిస్తూ ప్రసంగించారు. హిందూ హైస్కూల్స్ కమిటీ పక్షాన ఆనంద్ నాగేంద్రలను ఘనంగా సత్కరించారు. కేబీఎన్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ సభలో పాల్గొన్నారు.

## ఇచట ఉచిత ఇసుక అమ్మబడును

● రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యానికి తూట్లు పొడుస్తూ..... ● ట్రాక్టర్ ట్రక్కు ఇసుక కేవలం రూ 3500,4000,మాత్రమే ● బహిరంగ సంత లా మారిన గొల్లపూడి బైపాస్ రోడ్డు





**విజయవాడ పశ్చిమ నవంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నుండి గొల్లపూడి వెళ్లే బైపాస్ రోడ్డు ఉచిత ఇసుక అమ్మకాలు సంత కాగా మారింది. పిల్లి గుడ్డిదైతే ఎలుక తోక వూపి చూపించి నట్టుగా ఉచిత ఇసుక అమ్మకాలు నియంత్రణ చేయాల్సిన సంబంధిత శాఖ అధికారులు గుడ్డి పిల్లి పాత్ర పోషించి ఉచిత ఇసుక అమ్మకాలకు తెరలేపారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. సితార సెంటర్ దాటాక రేబర్ కాలనీ ప్రతిపాదిత స్టేడియం ఎదురుగా రోడ్డు పక్కనే బారులు తీరిన విధంగా ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్లుతో నిత్యం ఉచిత ఇసుక అమ్మకాలు యదేశ్చగా సాగుతున్నాయి.అంత బహిరంగంగా ఇసుక అమ్ముతున్నా పట్టించుకొనే నాథుడే లేడు. అన్నింటికన్నా చెప్పుకోదగ్గ అంశం ఏమిటంటే. ఈ ట్రాక్టర్లు అన్నీ మూలపాడు,కేసరి బ్రిడ్జి ప్రాంతాల్లోనివే......రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

నదిలో ఇసుక ట్రాక్టర్ లతో తొడుకెళ్లే అవకాశం ఇచ్చారని ఈ ట్రాక్టర్ల యజమానులు వితండవాదం వినిపిస్తున్నారని స్థానిక తెలిపారు. ఐతే నిజంగా ఇళ్ల నిర్మాణం కోసం సామాన్య ప్రజలు ప్రయత్నించినా ఇసుక మాఫియా వారికి అవకాశం ఇవ్వకుండా ఇలా దూర ప్రాంతాలకు తరలించి అమ్ముతున్నారు.స్థానికేతరులు ఇంత బహిరంగంగా ఇసుక తరలించి అమ్మకాలు సాగిస్తున్నా...స్థానిక పోలీసులు ""మమ"" అన్నట్లుగా జరిమానా విధిస్తున్నారేగాని అస్సలు ఉచిత ఇసుక సేసర బ్రిడ్జి, మూలపాడు నుండీ ఇక్కడికి తెచ్చి అమ్ముతున్నందుకు వారిని ఎందుకు ప్రశ్నించడంలేదో పోలీసులకే తెలియాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ఇసుక అక్రమ తరలింపు, ఉచిత ఇసుక అమ్మకాలు సాగిస్తున్న వారిని చట్టప్రకారం తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## పాతబస్తీలో ఇకనుండి నోరూరించే కొత్త రుచులే రుచులు

● లక్కీ రెస్టారెంట్ గా రూపు రేఖలు మార్చుకున్న కోమల విలాస్ హెూటల్
● శాఖాహార,మాంసాహార ప్రియులకు ఇక కొత్త రుచుల జాతరే..




**విజయవాడ పశ్చిమ నవంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాతబస్తీలో నోరూరించే కొత్తరుచుల జాతర సిద్ధమౌతోంది. పేద బడుగుల వర్గాలకు అందుబాటులో, అలాగే శాఖాహార,మాంసాహార ప్రియులకు అందుబాటులో ఉండే ధరలతో ఘుమఘుమల పసందైన విందు భోజనం, అల్పాహారం త్వరలోనే అందుబాటులోకి వస్తున్నాయి. సుమారు 125 సంవత్సరాల చరిత్ర కలిగిన కొత్తపేట కోమల విలాస్ హెూటల్ నేడు లక్కీ రెస్టారెంట్ గా కొత్త హంగులు సంతరించుకుంది. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ కే ఖాజా మోహిద్దీన్ ఆధ్వర్యంలో కోమల వికాస్ సరికొత్తగా రూపాంతరం చెందింది. ఆధునిక హంగులు అద్దుకొంది.ఈ నెల మొదటి వారంలోనే ఈ రెస్టారెంట్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని ఖాజా మోహిద్దీన్ తెలిపారు. ఐతే గతంలో పాతబస్తీలో ఎన్నడూ లేనంత అట్టహాసంగా తయారు చేసిన ఈ రెస్టారెంట్ లో ప్రతిరోజూ ఉదయం 4 గంటలకే కిచిడి... పాయ



పరోటా...ఆహార ప్రియులకు అందుబాటులో ఉంటుందని,6 గంటల నుంచి అన్నిరకాల అల్పాహారాలు సిద్ధంగా వుంటాయని ఆయన తెలిపారు. మధ్యాహ్నం శాఖాహార భోజనాలు, అన్ని రకాల బిర్యానీలు ఉంటాయని వినియోగదారులు భరించే ధరలకే తాము అందిస్తామన్నారు. వీటితో పాటుగా ఇరానీ చాయ్,గ్రిల్డ్ చికెన్, అరేబియా షవరమా కూడా తాము అందుబాటులోకి తెస్తున్నట్టు ఖాజా మోహిద్దీన్ వివరించారు. అలాగే కే ఎఫ్ సి బ్రాండ్ చికెన్ కూడా తాము అందుబాటులో తెచ్చే ఆలోచన కూడా ఉందని ఆయన తెలిపారు.

## సంపద కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):-** మండల పరిధిలోని జూపూడి గ్రామపంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ శనివారం పరిశీలించారు. వ్యర్థాల సమగ్ర నిర్వహణ, ఆదాయ వనరులకు మార్గమవుతున్న తీరును పరిశీలించారు కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జూపూడి సర్పంచ్ కాకి దేవమాత, ఎంపీడీవో సునీత శర్మ, తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, ఈవోఆర్డీ మనోజ్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ నాయకులు, రాజ్యసభ సభ్యులు డా" కె లక్ష్మణ్ కు పోతిన ఘన స్వాగతం





**విజయవాడ పశ్చిమ నవంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బిజెపి జాతీయ నాయకులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ కు బిజెపి సీనియర్ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు శనివారం ఉదయం గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ పోతినను యోగక్షేమాలు తెలుసుకుని పార్టీ కార్యకలాపాలు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో విశాఖ ఉత్తర శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, మాచర్ల శాసనసభ్యులు ఎన్ ఈశ్వరరావు, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి, బిజెపి యువ నాయకులు పోతిన అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠినమైన చర్యలు

● విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం కృష్ణలంక జాతీయ రహదారి ని ఆనుకుని ఉన్న సర్వీస్ రోడ్లో పర్యటించి ఆ ప్రాంతంలో గల షాపులకు ట్రేడ్ లైసెన్స్ ఉందా లేదా అని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యాపారం చిన్నదైనా, పెద్దదైన, వ్యాపారం చేసే ప్రతి వ్యక్తికి ట్రేడ్ లైసెన్స్ ఖచ్చితంగా ఉండాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే వారిపై ఖఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తెల్లవారుజాము నుంచే లబ్ధిదారుల ఇండ్లకుఎన్టీఆర్ భరోసా పెన్షన్లు





**కనిగిరి నవంబర్ 30 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు మండలంలోని బొట్ల గూడూరు పంచాయతీ పరిధిలో రఘునాథపురం, కమ్మవారిపాలెం, అచ్చమాంబాపురం గ్రామాలలో పెన్షన్ల పంపిణీ శ్రీ అచ్చమాంబ దేవస్థాన చైర్మన్ అడుసుమల్లి నరసింహులు జోరుగా చేపట్టారు. 1వ తారీకు ఆదివారం కావడంతో ఒకరోజు ముందే శనివారం పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడుసుమల్లి నరసింహాలు మాట్లాడుతూ అవ్వ తాతలకు అండగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో టిడిపి ప్రభుత్వం పెన్షన్ లబ్ధిదారులకు భరోసా ఇస్తుందని తెలిపారు. ఒకరోజు ముందుగా పెన్షన్లు ఇస్తుండడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒకరోజు ముందే ఇస్తూ ఉండడంతో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం



**కనిగిరి నవంబర్ 30 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం వగ్గం పల్లి గ్రామంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో శనివారము గ్రామంలో టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు రెక్కల రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది అనిమిరెడ్డి నరేష్ గ్రామంలో తెల్లవారుజాము నుంచే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టారు. ఒకటో తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందే శనివారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఒకటో తేదీ ఆదివారం వస్తే లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రెక్కల రమణారెడ్డి తెలిపారు. ఒకరోజు ముందే పెన్షన్లు ఇవ్వడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు రెక్కల రమణారెడ్డి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చావా సుబ్బారావు, ఉప్పుగండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులపై ఇంధన సర్దుబాటు ఛార్జీల వడ్డన సరికాదు

## ● వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

**విజయవాడ పశ్చిమ నవంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యుత్ వినియోగదారులపై రూ. 9,412 కోట్ల ఇంధన సర్దుబాటు ఛార్జీల భారం సరికాదని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఏపీఈఆర్సీకి అభ్యంతరాలు వ్యక్తం చేసినా పరిగణలోకి తీసుకోకపోవటం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల కాలంలో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపడం ఇది రెండోసారి అని మండిపడ్డారు. ఇప్పటికే ప్రభుత్వం రూ. 6,073 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడంతో ప్రజలు అంధకారంలో బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. ఈ ఛార్జీలను యూనిట్ కు రూ. 1.27 చొప్పున ఈనెల నుంచి వసూలు చేస్తున్నారని.. తాజా ఛార్జీలు రూ. 0.92 తో కలిపి జనవరి నుంచి యూనిట్ కు రూ. 2.19 అదనంగా వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ముందు ఓమాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరోమాట చెప్పడం బాబుకి వెన్నతో పెట్టిన విద్య అని మల్లాది విష్ణు విమర్శించారు. కరెంట్ ఛార్జీలు పెంచమని అవసరమైతే తగ్గిస్తామని ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్లు బాబు చెప్పిన మాటలన్నీ ఏమయ్యాయని ఈ సందర్భంగా ప్రశ్నించారు. కరెంట్ ఛార్జీలు పెంచేది లేదని 19 మార్చి, 2019 న కడపలో ఓసారి., రాబోయే రోజుల్లో ఛార్జీలు తగ్గిస్తామని 27 మే 2020 న టీడీపీ మహానాడులో మరోసారి., టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే ఛార్జీలు తగ్గించే వాళ్లమని 10 ఆగష్టు, 2022 లో ఇంకోసారి., అవసరమైతే వినియోగదారులే విద్యుత్ అమ్ముకునేలా చేస్తానని 2 ఆగష్టు, 2023 న



పులివెందులలో మాయమాటలు చెప్పి ప్రజలను బాబు మోసగించారని ధ్వజమెత్తారు. చివరకు 16 ఆగష్టు, 2023 న విడుదల చేసిన విజన్ డాక్యుమెంట్ లోనూ ఛార్జీలు తగ్గిస్తామని పొందుపరిచి.. ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రాబోయే ఐదేళ్లు కరెంట్ ఛార్జీలు పెంచబోనంటూ ఆగష్టు 2 న విద్యుత్ రంగంపై సమీక్షలోనూ బాబు చెప్పారని.. కానీ 6 నెలల కాలంలో ఏకంగా రూ. 15,485.36 కోట్ల భారం ప్రజలపై మోపారని ఆరోపించారు.

**సంపద సృష్టి అంటే ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడమా..?**సామాన్య ప్రజలపై భారాలు మోపడం ఈ ప్రభుత్వానికి కొత్తేమీ కాదని మల్లాది విష్ణు అన్నారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు తోడు విద్యుత్ బిల్లులు పేద, మధ్య తరగతి ప్రజలను మరింత కుంగదీస్తున్నాయన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో దాదాపు 50 లక్షల పేద కుటుంబాలతో సహా 2 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులపై అధిక భారం పడనుందని పేర్కొన్నారు. రెండు కోట్ల మంది వినియోగదారులలోనూ గృహ వినియోగదారులే దాదాపు 1.5 కోట్ల మంది ఉన్నట్లు వెల్లడించారు. సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి డొమెస్టిక్, కమర్షియల్, ఇండస్ట్రియల్ కలిపి 1,46,427 మంది విద్యుత్ వినియోగదారులపై దాదాపు రూ. 150 కోట్ల భారం పడనుందని చెప్పారు. అదే గత వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ సమర్ధ వినియోగంలో జాతీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. కానీ చంద్రబాబు వల్లే విద్యుత్ రంగం నాశనమైందని ఆరోపించారు. 2014-19 మధ్య చంద్రబాబు రూ. 5.10 చొప్పున విద్యుత్ కొనుగోలు చేయడం వల్ల రాష్ట్ర ప్రజలపై తీవ్ర భారం పడిందని మల్లాది విష్ణు విమర్శించారు. కానీ వైఎస్ జగన్ హయాంలో కేవలం రూ. 2.49 కి మాత్రమే విద్యుత్ కొనుగోలు చేశారని వెల్లడించారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 25 ఏళ్లలో 1.10 లక్షల కోట్ల రూపాయలు ఆదా అవుతుందని చెప్పారు. పైగా టీడీపీ అధికారంలో ఉన్న 2014-19 మధ్య ఐదేళ్ల కాలంలో డిస్కంలకు రూ. 15 వేల కోట్లు మాత్రమే సబ్సిడీ కింద ఇవ్వగా.. వైఎస్ జగన్ ప్రభుత్వం రూ. 45 వేల కోట్లకు పైగా విద్యుత్ రంగానికి అందజేసి ఆదుకుందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సబ్సిడీలు భరించేందుకు నిరాకరిస్తూ.. వినియోగదారులపై నిర్దాక్షిణ్యంగా రూ. 15,485 వేల కోట్లకుపైగా ఛార్జీల భారాన్ని మోపుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి పేదలపై ఛార్జీల భారాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంధన సర్దుబాటు ఛార్జీల భారాన్ని వినియోగదారుల మీద మోపకుండా.. రాష్ట్ర ప్రభుత్వం, డిస్కంలే భరించాలన్నారు. లేనిపక్షంలో ప్రజలపక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు.

# పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

- ● సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి విరమణ పొందడం అభినందనీయం.
- ● ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం.
- ● పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు.
- ● ఎన్.టి.ఆర్.జిల్లా, నగర పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు





**విజయవాడ నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి శనివారం పదవీ విరమణ చేసిన ముగ్గురు పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాల మేరకు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో డి.సి.పి.లు, తిరుమలేశ్వర రెడ్డి , కృష్ణమూర్తి నాయుడు, పోలీస్ అధికారులు కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు

**.పదవీవిరమణ పొందిన వారి వివరాలు :** బి.లక్ష్మీనారాయణ సబ్ఇన్స్పెక్టర్అఫ్ పోలీస్సి.ఎస్.బి.(కంట్రోల్ రూమ్ ), ఎ.చెన్నయ్య నాయుడు అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్వన్ ట్రాఫిక్ పి. ఎస్., సి.హెచ్.వి.విఘ్నేశ్వర రావు అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ సి.సి.ఆర్.బి.(ఐ.టి. కోర్ ), ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు తిరుమలేశ్వర రెడ్డి, కృష్ణ మూర్తి నాయుడు, క్రైమ్ ఏ. డి. సి. పి. ఎం. రాజారావు, ఏ.ఓ శ్రీమతి సునీత , ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధులు దేశ ప్రగతి సూచికలు గా నిలుస్తారు

## కృష్ణా యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ కే శోభన్ బాబు




**విజయవాడ పశ్చిమ నవంబర్ 30,(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశభవిష్యత్తు తరగతి గదుల నుంచి ప్రారంభమవుతుందని, దేశ ప్రగతికి విద్యార్థులు సూచికలుగా నిలుస్తారని కృష్ణ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ కె శోభన్ బాబు అన్నారు. పాతబస్తీలోనే కేబీఎన్ కళాశాల గ్రాడ్యుకేషన్ డే శనివారం విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న శోభన్ బాబు మాట్లాడుతూ సమస్యలను సవాళ్లను ధైర్యంగా అంగీకరించి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఎంత గొప్ప స్థానంలో ఉన్నప్పటికీ వ్యక్తిత్వాన్ని నిలుపుకోవాలన్నారు. తమ అభివృద్ధి కోసం జీవితంలోని ప్రతి క్షణాన్ని త్యాగం చేసిన తల్లిదండ్రులను విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. తమ విశ్వవిద్యాలయం పరిధిలోని అత్యుత్తమ కళాశాలలో కేబీఎన్ ఒకటిగా నిలిచిందని చెబుతూ, విద్యతోపాటు సాంస్కృతిక,నైతిక, కళ, ఆధ్యాత్మిక రంగాలకు కేబీఎన్ కళాశాల ప్రాధాన్యత ఇవ్వటాన్ని ప్రశంసించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం డిగ్రీలు సాధించటంతోనే విద్యాభ్యాసం పూర్తి కాదని చదివిన చదువులోని శంకరాభ్యాన్ని తెలుసుకొని దాన్ని ఆచరణలోకి తీసుకువచ్చినప్పుడే నేర్చుకున్న విద్యకు సార్ధకత ఏర్పడుతుందన్నారు. 17 కు పైగా డిగ్రీ కోర్సులతో సుమారు 6000 మంది విద్యార్థులతో తమ కళాశాల నాక్ ఏ డబల్ ప్లస్ గ్రేడ్ సాధించి ఉన్నత విద్యా ప్రమాణాలు పాటిస్తోందని తెలియజేశారు. అనంతరం 2020 - 24 కాలానికి డిగ్రీ పూర్తి చేసిన 750 మంది విద్యార్థులకు ప్రొఫెసర్ శోభన్ బాబు కాన్వకేషన్ పట్టాలు ప్రదానం చేశారు. కేబీఎన్ కళాశాల సెక్రటరీ డాక్టర్ టి శ్రీనివాసు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వి.సురేష్ సభలో పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో పాలంకి విజయభాస్కర్ రెడ్డి.



## రైతు సమస్యలపై వాడి గా వేడిగా సమావేశం

**రెడ్డిగూడెం నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ శ్రీమతి ఉప్పాల హారిక అధ్యక్షతన జరిగిన సమావేశంలో కృష్ణా జిల్లా రైతులు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమస్యల పై ప్రభుత్వం తీసుకున్న చర్యలపైనా మరియు " స్టాక్ యార్డ్ నుండి ఇసుక అక్రమంగా తరలించిన"అంశం పై కంచికచర్ల జడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి ప్రస్థావించిన సందర్భంగా రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి మరియు ఉమ్మడి జిల్లా జడ్పీటీసీ సభ్యులు అధికార యంత్రాంగాన్ని నిలదీశారు. వివిధ శాఖల లో ఉన్న ప్రజా సమస్యలపై అర్ధవంతము గా చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి శ్రీ కోల్లు రవీంద్ర , మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీ బాలశౌరి , గన్నవరం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ శ్రీ వెంకట రావు కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ బాలాజీ , జిల్లా పరిషత్ సీఈవో శ్రీ కన్నమ నాయుడు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేదల ఆర్థిక చేయూతకు పింఛన్లు

- **అర్హత కలిగిన వారందరికీ పింఛన్లు**
- **జిల్లాలో 2,31,127 మందికి రూ.97.93 కోట్ల పింఛన్ల పంపిణీ**
- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):-** పేదలకు సామాజిక భద్రత కల్పించి ఆర్థికంగా చేయూతను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం జూపూడిలో వృద్ధాప్య పెన్షన్ దారుడు దొప్పలపూడి సాంబశివరావు, విభిన్న ప్రతిభావంతుల పెన్షన్ దారులు గొర్నేని శ్రీలేఖ, మొక్కపాటి సత్య శ్రీ లకు శనివారం ఉదయం పింఛన్ సొమ్మును కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 2,31,127 మంది లబ్ధిదారులకు రూ.97.93 కోట్లు పింఛన్లను ఒకరోజు ముందుగానే అందజేస్తున్నట్లు తెలిపారు.



పెన్షన్లు నిలిచిపోయిన వారి జాబితాను పునః పరిశీలించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, సర్పంచ్ కాకి దేవమాత, ఎంపీడీవో సునీత శర్మ, తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, మండల విస్తరణ అధికారి వి.మనోజ్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రైల్వే డి.ఆర్.యు.సి.సి మెంబర్ పోలిశెట్టి



**విజయవాడ పశ్చిమ నవంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరుపున సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ రైల్వే యుజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (డి.ఆర్.యు.సి.సి) మెంబర్ గా నియమితులైన పోలిశెట్టి లక్ష్మి సత్యనారాయణ శ్రేష్టి ఎంపి కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శనివారం ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యకార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు గద్దం రవి, వి.వి.కె. నరసింహారావు, సి.ఎల్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ నెల రాక ముందే ప్రజల చెంతకు ఎన్టీఆర్ భరోసా.



**కైకలూరు నవంబర్ 30 (వార్తా ప్రభ)**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ సూచనల మేరకు,ఎన్టీఆర్ భరోసా కార్యక్రమంలో ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్ అందిస్తున్న కూటమి నాయకులు,టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ,డిసెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో డిసెంబర్ నెల పెన్షన్ ను లబ్దిదారులకు ఒక రోజు ముందే పంపిణీ చేయడం చాలా సంతోషదాయకం అని అన్నారు.గత ప్రభుత్వంలో ఇలా ఆదివారం వస్తే నెలలో రెండోవ తేదీ లేక మూడోవ తేదీన ఇచ్చేవారు,అట్లాంటిది ఈ ప్రభుత్వం వచ్చాక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒక రోజు ముందే అందించడం ఇంత కన్నా మంచి ప్రభుత్వం మరొకటి ఉండదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తాళం దుర్గారావు,రాచపట్నం టిడిపి వైస్ కన్వీనర్ మానికొండ రాజారావు మరియు కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ పెద్దింటి అమ్మవారిని సతీ సమేతంగా దర్శించుకొన్న మంత్రి పార్ధసారధి



**కైకలూరు,నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**కైకలూరు వెంచేసినా శ్రీ శ్రీ శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొలుసు పార్ధసారధి, వారి సతీమణి కమల లక్ష్మిలను ఆలయ కమిటీ ఈవో శ్రీనివాసరావు రంగ రంగ వైభవంగా, వేద మంత్రాలతో, బాజా భజంత్రీ లతో ఘనస్వాగతం పలికారు.తదనంతరం మంత్రి దంపతులను దుశ్శాలువతో వేద పండితులు ఘనంగా సన్మానించారు. కైకలూరు నియోజకవర్గ ప్రజలు, జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు కలగాలని ఆకాంక్షించారు.పెద్దింటి అమ్మ వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని, రాష్ట్రమంతా పిల్లా పాపాపలతో, పాడి పంటలతో,ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సస్యశ్యామలంగా ఉండాలని కోరారు......కోరిన కోరికలు తీర్చే అమ్మవారు అయిన పెద్దింటి అమ్మవారు ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని మంత్రి కోరారు

## తెల్లవారుజాము నుంచే ఒకరోజు ముందు లబ్ధిదారులకు ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్



**కనిగిరి నవంబర్ 30 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు పట్టణంలోని 276 బూత్ ఇంచార్జ్ మెంటా నరసింహారావు, ఎంపీడీవో బి సురేష్ బాబు తో 276 బూత్ ఇంచార్జ్ ఏరియాలో శనివారం తెల్లవారుజాము నుంచే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టారు. ఒకటో తారీకు ఆదివారం కావడంతో ఒకరోజు ముందే శనివారం పెన్షన్లు పంపిణీ చేశారు. ఒకరోజు ముందే పెన్షన్లు ఇవ్వటం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి సురేష్ బాబు, అడాప్టర్ మెంటా నరసింహారావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కొండిశెట్టి వెంకట రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు పెద లక్ష్మయ్య జనసేన నాయకులు దర్శి ఏడుకొండలు, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, నరసింగు సాంబశివరావు, తడికమళ్ల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21 నుండి 25 వరకు ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షలు విరమణలు

### భక్తులు సౌకర్యాలు పర్యవేక్షించిన ఆలయ అధికారులు, పోలీసులు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపైఈ నెల 21 నుండి 25- వరకు జరగబోవు భవాణీ దీక్షా విరమణలు పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో రాబోయే భవాణీ భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు లో భాగముగా శనివారం ఆలయ ఈవో కె ఎస్ రామరావు , నగర పశ్చిమ ఏసీపీ దుర్గారావు, సీ ఐ జి గురు ప్రకాష్, మరియు ఆలయ ఇంజినీరింగ్ అధికారులు, వైదిక సిబ్బంది తో కలిసి హోమ గుండముల ఏర్పాటు, అన్నదానం, ప్రసాదం కౌంటర్లు, క్యూ లైన్ లు తదితర అంశములు క్షేత్ర స్థాయిలో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో తో పాటుగా ఈఈ టి.వైకుంఠ రావు , డిప్యూటీ ఈ ఈ లు, ఏ ఈ ఈ లు, వైదిక సిబ్బంది మరియు ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**విజయవాడ పశ్చిమ నవంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని42 వ డివిజన్ పరిధిలోని లలిత నగర్ ప్రియదర్శిని కాలనీ , హౌసింగ్ బోర్డ్ కాలనీ, టీచర్స్ కాలనీ, జే కే కాలనీల్లో శనివారమే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాల్గొన్న మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, కార్పొరేషన్ డివిజన్ స్పెషల్ ఆఫీసర్ నారాయణరావు చేతులు మీదుగా పింఛన్లు పంపిణీ జరిగింది. ఒకటవ తారీకు ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు అందించిన ఘనత నారా చంద్రబాబునాయుడికి దక్కుతుందని ఇకనుండి వాలంటీర్లతో పని లేకుండా సచివాలయం సిబ్బందితోనే 90 శాతం పెన్షన్లను అందించడం జరిగిందని యేదు పాటి రామయ్య అన్నారు. డిసెంబర్ నెలలో రేషన్ కార్డులు, జనవరి నెలలో పెండింగ్ వున్న కొత్త పెన్షన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయం రామయ్య గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ బాజీ, నెలకుర్తి వెంకట్రావ్, గోపి, శ్రీవిద్య, శీత చంద్ర శేఖర్, కూనపరెడ్డి నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పరిశోధన పోటీలో మెడల్స్ గెలుపొందిన గురుకుల విద్యార్థినులు




**చేజర్ల నవంబరు 30 (వార్తాప్రభ)** మండలంలోని ఆదూరుపల్లి ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల జాతీయస్థాయి పరిశోధనా పోటీ కళారంగ్ పోటీ పరీక్షలలో లో ముగ్గురు విద్యార్థినులకు మెడల్స్ ప్రధానం చేశారు.ఆగస్టు 29వ తేదీ నిర్వహించిన జాతీయస్థాయి పరిశోధన పోటీ పరీక్షలలో ఆదూరుపల్లి డా.అంబేద్కర్ గురుకుల పాఠశాల నుంచి 85 మంది విద్యార్థులు పాల్గొన్నారు.వారిలో ముగ్గురికి మెడల్స్,పోటీలో పాల్గొన్న మొత్తం విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేసినట్లు గురుకుల ప్రిన్సిపాల్ శైలజ కుమారి తెలిపారు.అలాగే కోఆర్డినేటర్ కే.శ్యామకుమారి, ప్రిన్సిపల్ శైలజ కుమారికి సర్టిఫికెట్లను ప్రదానం చేసినట్లు ఆమె తెలిపారు.

# జవహర్ నగర్ కు ఇంటిగ్రేడ్ స్కూల్ మంజూరు చేయడం సంతోషకరం,

## సుధీర్ రెడ్డి, హరి వర్ధన్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, మేయర్ శాంతి కోటేష్ గౌడ్, అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్,





**జవహర్ నగర్, నవంబర్, 30:(వార్తా ప్రభ)** మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో ఇంటిగ్రేట్ స్కూల్ మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయమని జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అందరూ ఆశ్చర్యపోయేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ స్కూల్స్ ఉండబోతున్నాయని అన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తయారు చేస్తామన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ విద్యా ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నామని అందులో భాగంగానే మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 20 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గత పాలనలో మేడ్చల్ నియోజకవర్గాన్ని ఈ ప్రాంతములో భ్రష్టు పట్టించారని అభివృద్ధి మరిచి దోచుకోవాడంపైనే దృష్టి పెట్టారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లె పూల శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, రాజ్ కుమార్, శారదా మనోధర్ రెడ్డి, పల్లపు రవి, కుతాడి సాయికుమార్, కుతాడి శ్రీకాంత్, ప్రేమల శ్రీనివాస్, గొడుగు వేణు, జమాల్పూర్ నవీన్ కృష్ణ గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు శ్వేతా ముఖేష్, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, సదానందం, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు!!

● యూత్ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి ● ఎయిడ్స్ బాధితులని బ్రతకనిద్దాం... జీవించే హక్కును కాపాడుదాం ● ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా ● జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్న ప్రసన్న






**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి. సంయుక్త ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్న ప్రసన్న, కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కళాశాల నుంచి వివిధ కాలనీల రోడ్లపై ర్యాలీ చేపట్టారు కళాశాల విద్యార్థిని విద్యార్థులు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..... యూత్ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని సూచించారు. ఎయిడ్స్ బాధితులని బ్రతకనిద్దాం... జీవించే హక్కును కాపాడుదాం అని తెలిపారు. మత్తు పదార్థాలతో హెచ్ఐవి బారినపడే అవకాశం ఉన్నదని హెచ్చరించారు. కార్యక్రమంలో లెక్చరర్లు సాంబశివరావు, నరేష్, కిరణ్మయి, తిరుపతి, సుబ్బారావు, శంకరయ్య, అజయ్ కుమార్, రామకృష్ణ, సవిత, శ్రీదేవి, ఉషారాణి, ఆంజనేయులు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రూపొందించిన నాణ్యమైన శిక్షణా సంస్థ "టాస్క్"!!

● "టాస్క్"లో శిక్షణ బెస్ట్ కెరియరుకు స్టెప్స్ ● ఉపాధి, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు కల్పన టాస్క్ ధ్యేయం ● నాలెడ్జ్ ఇంప్రూవ్మెంట్ కోసం "టాస్క్"లో శిక్షణ పొందండి ● రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్






**పెద్దపల్లి గోదావరిఖని: నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రభుత్వం రూపొందించిన నాణ్యమైన శిక్షణా సంస్థ "టాస్క్" ( తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ) అని తెలిపారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు సోమవారం ప్రకటనలో ఉపాధి, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను మెరుగుపరిచే టాస్క్ శిక్షణ తరగతులు డిసెంబర్ 2 నుంచి 13వ తేదీ వరకు డిగ్రీ, బీటెక్ ( 2023, 2024)లో పూర్తి చేసిన యువతి యువకులకు పెద్దపల్లిలోని టాస్క్ సెంటర్లో ప్రారంభం అవుతున్నట్లు అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందాల్సిందిగా ఎమ్మెల్యే పలు సూచనలను చేశారు. కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, ప్రోగ్రామింగ్ స్కిల్స్ శిక్షణలో నేర్చుకుని భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. ఇతర వివరాల కోసం 9395113738, 9182117078 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# కడపలో.... ఫ్లైయాష్ ఫైట్!

● బిజెపి ఎమ్మెల్యే ఆది వర్సెస్ ? మాజీ ఎమ్మెల్యే జెసి
● యర్రగుంట్ల ఆర్‌టిపిపి ఎదుట జెసి లారీల నిలిపివేత
● జిల్లా సరిహద్దు వద్ద భారీగా పోలీసుల మోహరింపు
● సుగమంచిపల్లి, ఆర్‌టిపిపి ఎదుట 144 సెక్షన్
● పూర్తి స్థాయి నివేదికకు ముఖ్యమంత్రి ఆదేశం
● రాష్ట్ర ఇంధనశాఖా మంత్రి ఎదుట చర్చలు

(సి.రాజా రెడ్డి, కడప )




కడప జిల్లా జమ్మమడుగు నియోజకవర్గం యర్రగుంట్ల మం డల పరిధిలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్‌లోని ఫ్లైయాష్ తరలింపు వ్యవహారంపై హైటెన్షన్ వాతావరణం నెలకొంది. కూటమి తరుపున గెలిచిన స్థానిక బిజెపి ఎమ్మెల్యే సి.ఆదినారా యణరెడ్డి, అనంతపురం జిల్లా తాడి పత్రికి చెందిన మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి మధ్య నువ్వా నేనా అనే రీతిలో ఉద్రిక్తత నెల కొంది. జిల్లా పోలీస్ యంత్రాంగం కడప, అనంతపురం సరిహద్దు ప్రాంతమైన కొండాపురం మండలం సుగమంచిపల్లి రహదారి దగ్గర భారీగా పోలీసు లను మోహరించింది. అటువైపు నుంచి ఎవ రూ రాకుండా, ఆర్‌టిపిపికి చెందిన ప్రవేశ ద్వారా దగ్గర కట్టుదిట్ట మైన భద్రతా చర్యలు తీసుకుంది. ఇదిలాఉండగా సంఘటనా పూ ర్వాపరాలను పరిశీలిస్తే..20 ఏళ్ల కిందటి నుంచి ఐదారుగురు స్థానిక నాయకులకు ఆర్‌టిపిపి బూడిద చెరువు నుంచి 3,500 టన్నుల నుంచి 4,500 టన్నులను బూడిదను తరలించుకునే అవ కాశాన్ని ఆర్‌టిపిపి కల్పించింది. సిమెంట్ కంపెనీలు రూ.25 నుంచి రూ.30 చొప్పున టన్నుకు నిర్వాహకులకు చెల్లించి తీసుకెళ్లాల్సి ఉంటుంది. వీరందరూ ఆరు, ఏడు లోడిరగ్ యం త్రాల సహాయంతో కడప, అనంతపురం జిల్లాకు చెందిన సిమెంట్ కంపెనీలు, బ్రిక్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని ప్రతి రోజూ 200 లారీల సహాయంతో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇందులో జిల్లా సిమెంటు పరిశ్రమలతోపాటు అనంతపురం జిల్లాకు చెందిన అల్ట్రాటెక్, ఎసిసి సిమెంట్ కంపెనీలు ఉన్నట్లు సమాచా రం. సదరు సిమెంట్ కంపెనీలు ట్రాన్స్‌పోర్టర్లకు సుమారు రూ.70 నుంచి రూ.80 లక్షలు బకాయి పెండిరగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఇటీవల సదరు కంపెనీలు ట్రాన్స్‌పోర్టర్ల ద్వారా చెల్లింపులు చేసి నట్లు సమాచారం. ట్రాన్స్‌పోర్టర్లు లోడిరగ్ నిర్వాహకులకు బకాయి చెల్లించకపోవడంతో సమస్య నెలకొన్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉం డగా స్థానిక ఆర్‌టిపిపి నుంచి ఇతరులు బూడిదను తీసుకెళ్లడం ఏమిటని, తామే లారీలతో సిమెంట్ కంపెనీలకు సరఫరా చేస్తామ నడంతో వ్యవహారం రచ్చకెక్కినట్లు తెలుస్తోంది. ఇటువంటి పరిస్థి తుల నేపథ్యంలో ఈనెల 15 నుంచి చర్చలు నడిచినప్పటికీ కొలిక్కి రాకపోవడంతో వ్యవహారం బెడిసికొట్టింది. ఉద్రిక్తతలకు దారి తీసి ంది. ఇందులోభాగంగానే తాడిపత్రికి చెందిన మాజీ ఎంఎల్ఏ జెసి ప్రభాకర్‌రెడ్డికి చెందిన ఏడు ట్రాన్స్‌పోర్టు లారీలను గేటు దగ్గర నిలి పేయడం అగ్నికి ఆజ్యం పోసినట్లైయింది. స్థానిక బిజెపి ఎమ్మెల్యే చర్యకు ప్రతిచర్యగా తాడిపత్రి ప్రాంతాల నుంచి జమ్మలమడుగు ప్రాంతాలకు వస్తున్న ఇసుక లారీలను నిలిపేయడంతో వివాదం ముదిరింది. ఇటువంటి ఉద్రిక్తభరిత వాతావరణంలో జెసి ప్రభాకర్‌రెడ్డి ఆర్‌టిపిపి వచ్చి తీరతానని భీష్మించడం, కడప ఎస్‌పికి లేఖ రాయడంతో బుధవారం యర్రగుంట్ల, కొండాపురం ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించడంతోపాటు 144 సెక్షన్ అమలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి వర్సెస్ జెసి ప్రభా కర్‌రెడ్డి వ్యవహారం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వెళ్లింది. దీనిపై ముఖ్యమంత్రి స్పందించి పూర్తిస్థాయి నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో జాబ్ మేళా లు ఎంతగానో ఉపయోగపడతాయి

● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 30 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె.గార్డెన్స్ నందు ఆల్ ఇండియా పయం - ఈ- ఇన్సానియత్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను శనివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో జాబ్ మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇలాంటి జాబ్ మేళా లను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి జాబ్ మేళాలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఆల్ ఇండియా పయం - ఈ - ఇన్సానియత్ ఫోరం సభ్యులకు అభినందనలు. అనంతరం జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందిన అర్హులైన యువతి, యువకులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, నాయకులు అమీర్ ఖాన్, ఫెరోజ్, మోయిజ్ భాయ్, మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఆజం, అర్షద్, సాజిద్, ఇస్మాయిల్, కార్యక్రమ నిర్వాహకులు మౌలానా అస్లం, మౌలానా హనీఫ్, బ్రహ్మానంద రెడ్డి, ప్రసాద్ రావు, షౌకత్, ఇర్ఫాన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో పనిచేయలేదు.

● ఉద్యమకారుల గురించి తనకేమి తెలియదు
● తెలంగాణ ఉద్యమకారుల గురించి పచ్చి నిజం ఒప్పుకున్న ఎమ్మెల్యే
● ఎ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి,నవంబర్30(వార్తాప్రభ):**పది సంవత్సరాల తరువాత కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మొట్టమొదటి సారిగా నిజాన్ని నిర్భయంగా ఒప్పుకున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పని చేయలేదని నువ్వే వాస్తవం ఒప్పుకున్నావు, అదీ దుండిగల్ లో జరిగిన మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల దీక్షా దివాస్ కార్యక్రమంలో నిండు సభలో ఉద్యమకారుల గురించి ఏమీ తెలియదన్నావు. ఉద్యమకారులకు తెలుసు,మాకు తెల్వదు అన్నావు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చాలు ఇక అవసరం లేదని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎపుడు కాంగ్రెస్ పార్టీలో చెరుదామా అని ఉవ్విళ్ళు ఊరుతున్నారని గుర్తుచేశారు. ఇండ్లు కూల గొట్టే పరిస్థితి ఎందుకొచ్చిందంటే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు,చెరువులు,నలలు కబ్జాలు చేశారని తెలిపారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలి

## -టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్




**కూకట్ పల్లి, నవంబర్30(వార్తాప్రభ):**తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని చూసి ఓర్వలేక ఏదో ఒక రకంగా దెబ్బతీయాలని బీఆర్ఎస్ నేతలు ఫార్మ్ హౌస్ లో కూర్చుని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కుట్రలకు, అధికారులపై దాడులకు పాల్పడుతున్నారని శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేల కొనుగోలు ఫాం హౌస్ కుట్ర వర్క్ ఔట్ కాలేదని ఇప్పుడు కేసీఆర్ ఫార్మ్ హౌస్ లో కూర్చుని గురుకులాల్లో కొందరితో గులాబీ నేతలు కుమ్మకై ఫుడ్ పాయిజన్ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గురుకులాల సెక్రెటరీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నప్పుడు అద్దె భవనాలన్నీ ఆయన అనుచరులవే అని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలని డిమాండ్ చేసారు. మీ కుట్రలతో విద్యార్థుల ఉసురు పోసుకోవద్దని ప్రవీణ్ కుమార్ ను హెచ్చరించారు. ప్రవీణ్ కుమార్ ను కేసీఆర్, కేటీఆర్ లు పావుగా వాడుకుంటున్నారని, పెద్ద దొర, చిన్న దొర కుట్రలకు బలి కావద్దని, ప్రభాకర్ రావు విదేశాల్లో తలదాచుకున్నట్లు ప్రవీణ్ కుమార్ ఆ పరిస్థితి వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంతో మంది విద్యార్థులు చనిపోయారని, కనీసం వారి గురించి వాళ్ళ కుటుంబాల గురించి పట్టించుకోలేదు, కానీ ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని, గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని వాళ్ళు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని గురుకులాలు ఒకేచోట ఉండాలని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రభుత్వం తీసుకొస్తుంటే బీఆర్ఎస్ ఫుడ్ పాయిజన్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. గురుకులాల్లో మేస్ చార్జీలు పెంచాము సౌకర్యాలు పెంచాము పేద వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెస్తూ వారి అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఘటనల వెనుక ఉన్న కుట్రలను బయటకు తీసి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే కామినేని జన్మదినం సందర్భంగా డిసెంబర్ 3 రక్తదాన శిబిరం ఏర్పాటు.

## విజయవంతం చేయాలని కూటమి నాయకులు పిలుపు.



**కైకలూరు నవంబర్ 30 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, కైకలూరులో డిసెంబర్ మూడవ తేదీన కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా, కైకలూరు పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనదని, ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని, డాక్టర్ కామినేని శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ రక్తదాన కార్యక్రమాన్ని నాలుగు మండలాల, కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కైకలూరు నియోజకవర్గ కూటమి నాయకులు తెలియజేశారు.

# ,ఘనంగా తెదేపా నేత కె.వి.వి సత్యనారాయణ (విజయబాబు) జన్మదిన వేడుకలు.

## .శాసనసభ్యులు కృష్ణప్రసాదు సమక్షంలో కేకు కటింగ్.



**రెడ్డిగూడెం నవంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**రెడ్డిగూడెం మండలం కొత్త నాగులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, సీనియర్ తెదేపా నేత కె.వి.వి సత్యనారాయణ (విజయబాబు) 63వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సమక్షంలో కొత్తనాగులూరు గ్రామంలో, సాయన్నపాలెంలో కేకులను కట్ చేశారు. విజయబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ మహాకూటమి నాయకులు, విజయబాబు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలపై పోరుకు సన్నద్ధం కావాలి

## -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు






**కుత్బుల్లాపూర్ నవంబరు 30 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేయడమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ప్రత్యేకమని, సమస్యలపై పోరాటానికి సన్నద్ధం కావాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టులంతా సమిష్టిగా పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ ఉప్పల్ నియోజకవర్గం సమావేశం నాగార్జున నగర్ కమ్యూనిటీ హాలులో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు. ఈ సంఘంలో సభ్య లుగా చేరే ప్రతీ జర్నలిస్టుకు సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక్కడ చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు సాధించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు యావత్ జర్నలిస్టులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని ఆయన గుర్తుచేసారు. జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రా లలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్న లిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో సైతం అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలుత్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఇతర జర్నలిస్టు యూనియన్లకు భిన్నంగా ఫెడరేషన్ పనిచేస్తుందని, జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక సంఘం అని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. జర్నలిస్టులు నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా తమను తమ సంఘాన్ని బోలోపేతం చేసుకోవచ్చని వివరించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్, ఎస్ కే సలీమా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, పటేల్ నర్సింహులు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వేంపల్లి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు యావపురం రవి, కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కూకట్ పల్లి నియోజకవర్గ నాయకుడు మల్లేష్, మల్కాజిగిరి అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ మేడ్చల్ నియోజకవర్గ నాయకుడు వేణు తదితరులు పాల్గొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఉప్పల్ టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగి కృష్ణ, కార్యదర్శిగా రామచంద్ర మూర్తి, కోశాధికారిగా నరేష్ లతో పాటు 13 మంది సభ్యులతో ఉప్పల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఏడవ వార్డు ప్రగతి నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్, మరియు చైర్మన్ చంద్రారెడ్డి, **కీసర, నాగారం,(వార్తా ప్రభ )**

# సమష్టి బాధ్యతతో సమగ్రాభివృద్ధి సాధిద్దాం..

- సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా ప్రజాప్రతినిధులు, అధికారుల అడుగులు
- ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు చర్యలు
- కీలకమైన ఎన్‌టీఆర్ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు కృషి
- విజయవాడ ప్రాంతాన్ని ఇండస్ట్రీ హబ్‌గా మార్చేందుకు చొరవ
- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు నిలుపుదాం
- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్






**విజయవాడ, నవంబర్ 30 (వార్తాప్రభ) :** ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టి బాధ్యతతో జిల్లా సమగ్రాభివృద్ధి చెందేలా కృషిచేద్దామని.. సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు అడుగులు వేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం విజయవాడ, ఇరిగేషన్ కాంపౌండ్‌లోని రైతు శిక్షణ కేంద్రంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్‌సీ) సమావేశం జరిగింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్‌లు తంగిరాల సౌమ్య, యార్లగడ్డ వెంకట్రావు, కలెక్టర్ డా. జి.లక్ష్మీశా, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ తదితరులతో కలిసి జిల్లాలో 34 శాఖల పరిధిలోని అభివృద్ధి పనులు, కార్యక్రమాలపై సమీక్షించారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావుతో పాటు మైలవరం, జగ్గయ్యపేట, తిరువూరు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కొలికపూడి శ్రీనివాసరావు తదితర ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి హాజరుకాగా వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, గ్రామీణ నీటి సరఫరా, పర్యాటకం, గృహ నిర్మాణం, ఆర్ అండ్ బీ, విద్య.. ఇలా శాఖల వారీగా ప్రస్తుతం పురోగతిలో ఉన్న పనులు, సమస్యలు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆకస్మిక వరదలు, భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాలకు దాదాపు రూ. 304.08 కోట్లు పరిహారం అందించడం జరిగిందని అధికారులు వివరించగా.. గౌరవ ముఖ్యమంత్రి నిరంతర మార్గనిర్దేశనంతో రికార్డు స్థాయిలో ఆర్థిక సహాయం పంపిణీ చేశామని అధికారులు వివరించారు. ఆర్థిక సహకారానికి సంబంధించి అర్జీలను తహశీల్దార్, ఆర్‌డీవో, కలెక్టర్ కార్యాలయాలకు సమర్పించవచ్చని, పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్‌ఎస్) కార్యక్రమంలోనూ అర్జీలు ఇవ్వొచ్చని, వీటిని పరిశీలించి సత్వరం అర్హత మేరకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి:** వ్యవసాయ శాఖ సమీక్షలో భాగంగా రబీ 2024-25కు సంబంధించి రాయితీపై రైతులకు విత్తనాలు అందించేందుకు జిల్లాకు చేసిన కేటాయింపులతో పాటు భూసార పరీక్షలకు సంబంధించి 11,200 శాంపిళ్లు తీసుకొని విశ్లేషించి, రైతులకు సూచనలు చేయడం జరిగిందని అధికారులు వివరించారు. అధునాత సాంకేతికతలపై రైతులకు అవగాహన కల్పించేందుకు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రైతుల పంట ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు వీలుకల్పించే ఇండ్.గ్యాప్ సర్టిఫికేషన్‌పై ప్రజాప్రతినిధుల సహకారంతో రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట దిగుబడి నష్టపోయిన సందర్భంలో రైతుకు భరోసా కల్పించేలా వ్యవసాయ ఆదాయ స్థిరీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)ను అమలుచేస్తున్నాయన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో పథకం అమలుకు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వ్యవహరిస్తోందని.. వరి, మొక్కజొన్నలకు ఎకరాకు రూ. 42 వేలు బీమా మొత్తానికి రూ. 126 ప్రీమియం, శెనగలకు ఎకరాకు రూ. 28 వేలు బీమా మొత్తానికి రూ. 56 ప్రీమియం రైతులు చెల్లించాల్సి ఉంటుంది.. ఈ పథకంలో చేరేందుకు వరికి డిసెంబర్ 31లోగా, మొక్కజొన్న, శెనగలకు డిసెంబర్ 15లోగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ పథకంపైనా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. అదేవిధంగా ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంపు, మామిడికి ప్రోత్సాహానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.

**స్థానిక సమస్యలను ప్రస్తావించిన ప్రజాప్రతినిధులు:** సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు వివిధ అంశాలను సమావేశంలో ప్రస్తావించారు. కొండచరియలు విరిగిపడిన ఘటన బాధితులకు ఆర్థిక సహాయం, వరద ప్రభావంతో దెబ్బతిన్న పాఠశాలల ఆధునికీకరణ, జి.కొండూరు తారకరామ ఎత్తిపోతల పథకం మోటార్లను పునరుద్ధరించి 13 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, తుమ్మలపాలెం ఎత్తిపోతల పథకానికి అంతరాయాలు లేని విద్యుత్ సౌకర్యం, సాగుభూముల్లో ఇసుక మేటలతో ఇబ్బందిపడుతున్న రైతులకు సాయం, ఉమ్మడి కృష్ణా జిల్లాకు సంబంధించిన మహనీయుల విగ్రహాల ఏర్పాటు తదితర అంశాలను ప్రస్తావించారు. సన్న, చిన్నకారు పత్తి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. మార్కెట్ యార్డుల ఆదాయంలో 20 శాతాన్ని లింకు రోడ్ల అభివృద్ధికి ఖర్చుచేసే విషయంతో పాటు రైతు బజార్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం, ప్రస్తుతమున్న రైతు బజార్ల ప్రక్షాళన తదితర అంశాలపైనా చర్చించడం జరిగింది.

**గ్రేటర్ విజయవాడతో అనేక సమస్యలకు పరిష్కారం:** సమావేశంలో భాగంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ గ్రేటర్ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ విధానంతో కలిగే ప్రయోజనాలను సమావేశంలో ప్రస్తావించారు. అర్బన్ ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాల సత్వర అభివృద్ధికి, సమస్యల తక్షణ పరిష్కారానికి దీంతో లాభం చేకూరుతుందన్నారు. దీనిపైనా చర్చ జరగాల్సిన అవసరముందన్నారు. విజయవాడ అర్బన్ ప్రాంతంలో ఏ శాఖకు సంబంధించి అయినా ఓ ప్రాజెక్టు చేపట్టినప్పుడు ప్లానింగ్ దశలోనే సమన్వయ శాఖల సమావేశాలు నిర్వహించడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉంటాయని పేర్కొన్నారు.

**పటిష్ట సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి: ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్..** ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలను క్షుణ్నంగా పరిశీలించి.. సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషిచేయనున్నట్లు ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ తెలిపారు. త్వరలోనే మరోసారి సమావేశమై కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించనున్నట్లు వెల్లడించారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటు అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు క్రమంతప్పకుండా డీఆర్‌సీ సమావేశాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు వరదల సమయంలో చేసిన కృషి అత్యంత ప్రశంసనీయమైందని ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సమావేశంలో విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**డీఆర్‌సీ అభివృద్ధికి దిక్సూచి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..** జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్‌సీ).. జిల్లా సమగ్రాభివృద్ధికి దిక్సూచి అని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వివిధ శాఖల పరిధిలో అమలయ్యే కార్యక్రమాల ద్వారా మంచి ఫలితాలు వచ్చేందుకు భాగస్వామ్య పక్షాలకు ఈ సమావేశం మార్గదర్శినిగా ఉపయోగపడుతుందన్నారు. నిర్మాణాత్మక చర్చ జరిగే క్రమంలో గౌరవ ప్రజాప్రతినిధులు ఇచ్చిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని టీమ్ ఎన్‌టీఆర్ జిల్లా అభివృద్ధికి కృషిచేస్తుందని స్పష్టం చేశారు.

## బూత్ కమిటీలు, శక్తి కేంద్ర కమిటీలు పూర్తి చేయండి

- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజు



**నందిగామ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** బూత్ కమిటీలు,శక్తి కేంద్ర కమిటీలు పూర్తిచేసి పార్టీని పటిష్టం చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక నాయకులను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి సూర్యనారాయణ రాజు సూచించారు. శుక్రవారం రాత్రి స్థానిక నెహ్రు నగర్ లో గల బందారు సుధాకర్ కార్యాలయంలో నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి సూర్యనారాయణ పాల్గొని పార్టీ బలోపేతానికి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు మాదాల రమేష్, తొర్లికొండ సీతారామయ్య, కాకాని తరుణ్, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొత్త సాంబశివరావు,ముక్కపాటి నరసింహారావు,మునుగంటి కామేశ్వరరావు, ఊటుకూరు సత్యనారాయణ గుప్తా, గోనెలా సత్యనారాయణ,పులిపాటి లక్ష్మణరావు,రమాదేవి రోజా సుందర్రావు,కొమరగిరి వాచస్పతి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పెరికీడు శివాలయంకు 50,000 వేలు విరాళం అందించిన తెలుగు దేశం పార్టీ నాయకురాలు వడ్డి వాసవి



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 30 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం పెరికీడు శివాలయం కు ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు వడ్డి వాసవి. 50,000 వేల రూపాయలు విరాళం అందించారు. తన కుమారుడు శివ సాయి కృష్ణ జ్ఞాపకార్థం ఈ విరాళం అందించినట్లు వాసవి తెలిపారు. ముందుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివాలయం కమిటీ సభ్యులు నందూరి సత్య వేంకటేశ్వర శర్మ, దేవాలయం అర్చకులు శ్యామ్ చేతులకు ఈ నగదు అందించారు. దేవాలయం సంప్రదాయం గా దాతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్డి నవీన్, దేవాలయ ఇతర అర్చకులు పాల్గొన్నారు.

## గ్రేట్ హ్యూమన్ ట్రేషన్ అవార్డుకు బిషప్ జార్జి ఎంపిక



**ఆగిరిపల్లి,నవంబర్ 30 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలం, నూగొండపల్లి జీసస్ క్రైస్ట్ మిరాకిల్ మినిస్ట్రీస్ చర్చ్ బిషప్ గుడ్డేటి జార్జి గ్రేట్ హ్యూమన్ ట్రేషన్ నేషనల్ అవార్డు ఎంపికయ్యారు. ఇటీవల న్యూఢిల్లీలోని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రల భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో స్వచ్ఛంద బిషప్స్ ఇండియా ఎపిస్కోపల్ చర్చ్ డియోసిజ్ వారి ఆధ్వర్యంలో ఐదవ జాతీయ నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది, బిషప్స్ కౌన్సిల్ పెద్దలు, దేశవ్యాప్తంగా హాజరైన పలువురు బిషప్ లు సమక్షంలో గుడ్డేటి జార్జి కి గ్రేట్ హ్యూమన్ ట్రేషన్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. విజయవాడ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజారావు శనివారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో గ్రేట్ హ్యూమన్ ట్రేషన్ నేషనల్ అవార్డును గుడ్డేటి జార్జి కి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు చర్చి ఫాదర్లు, సంఘ సేవకులు బిషప్ జార్జికి అభినందనలు తెలిపారు.

## ఘనంగా జగదీష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**కృత్తివెన్ను,నవంబర్ 30 (వార్తాప్రభ) :** భారత దేశానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త జగదీష్ చంద్రబోస్ జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి హెచ్ ఎమ్ ఏసు పాదం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ లు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ ట్లాడుతూ ఈయన రేడియో మైక్రో వేవ్ ఆప్టిక్స్ తో వృక్ష శాస్త్రం లో గణనీయమైన ఫలితాలు సాధించిన గొప్ప శాస్త్రజ్ఞుడు అని అన్నారు. ఈయన్ని రేడియో విజ్ఞానం లో పితామహునిగా పేర్కొంటారని,భారత దేశం నుండి 1904 సంవత్సరం లో అమెరికా దేశపు పేటెంట్ హక్కులు పొందిన మొట్టమొదటి వ్యక్తి అని కొనియాడారు. బోసు వృక్ష భౌతికశాస్త్రం లో కొన్నిఅద్భుత ఆవిష్కరణలు చేశారని,ఆయన రూపొందించిన పరికరం క్రెస్కోగ్రాఫ్ ను ఉపయోగించి వివిధ రకాలైన పరిస్థితులలో మొక్కలు ఎలా స్పందిస్తాయో పరిశోధనాత్మకంగా నిరూపించాడు. మొక్కలకూ ప్రాణముంటుందనీ,అవి కూడా ఇతర జీవుల్లాగే ప్రకృతి చర్యలకు స్పందిస్తాయనిచెప్పిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు. ఈ కార్య క్రమంలో విజయ్ కుమార్, యేసు బాబు మురళీ కృష్ణ జి రాజ్య లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు .

## పారా మెడికల్ వాలంటీర్లకు దరఖాస్తులు ఆహ్వానం



**అమలాపురం/కాకినాడ ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూ ఢిల్లీ వారు రూపొందించిన “పారా లీగల్ వాలంటీర్స్ పథకం “క్రింద ఒక సంవత్సర కాలం (నియామకము నుండి) పనిచేయుటకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నివాసుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హతలు: మెట్రిక్యులేషన్ లేదా దానితో సరి సమానమైన అర్హత. వయో పరిమితి: 18 సం.లు నిండినవారు. ఎంపిక విధానము : మౌఖిక ఇంటర్వ్యూ దరఖాస్తు ఫారములు సమర్పించుటకు చివరి తేదీ : 21.12.2024 ఖాళీల వివరములు : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం -50 మండల న్యాయ సేవాధికార కమిటీలు, అమలాపురంబీ కాకినాడబీ పెద్దాపురంబీ పిఠాపురంబీ రామచంద్రపురంబీ రాజోలుబీతునిబీ ఆలమూరుబీ ముమ్మిడివరంబీ కొత్తపేటబీఅనపర్తిబీ ప్రత్తిపాడుబీ రంపచోడవరంబీ అడ్డతీగల 25(ఒక్కొక్క మండలములో) దరఖాస్తు ఫారములకై మీ దగ్గరలో గల న్యాయ సేవాధికార సంస్థ లేదా మండల న్యాయ సేవాధికార కమిటీల నందు గల అధ్యక్ష,కార్యదర్శి వారిని సంప్రదించగలరు.

## ఇది కదా సహాయం అంటే

- పోలీస్ అంటే తమ రక్షకులు, శ్రేయోభిలాషులని సమాజానికి తెలిపిన ఇన్స్పెక్టర్
- సబ్ ఇన్స్పెక్టర్ అభిమన్యు ను అభినందిస్తున్న పుర ప్రముఖులు అధికారులు



**నందిగామ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** పేద విద్యార్థులకు 10 రూపాయల పెన్నులు అందజేసి పదిమందికి గొప్పగా చెప్పుకునే ఈ రోజుల్లో సహాయం చేయటం అంటే ఎలాగో చేసి చూపించిన నందిగామ సబ్ ఇన్స్పెక్టర్ అభిమన్యు పట్టణ ప్రజలచే జేజేలు అందుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భవనం కింద మండుటెండలో చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యక్తిని చూసిన అభిమన్యు అతనికి తగిన విధంగా సహాయం చేసి తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ఎండలో కూర్చుని చెప్పులు కుట్టుకునే ప్రదేశాన్ని చెప్పుల ఆసుపత్రిగా మార్చి సదరు కార్మికుడు గౌరవప్రదంగా తన వృత్తిని నిర్వహించుకునేలా గొడుగు ఉన్న ప్లాట్ఫారం తయారు చేయించి ఇచ్చారు. పాదరక్షలు ఆసుపత్రిగా మారిన తర్వాత తన వ్యాపారం బాగుందని సదరు కార్మికుడు ఇన్స్పెక్టర్ అభిమన్యుకి కృతజ్ఞతలు తెలుపుతుంటే ఆ సన్నివేశాన్ని చూసిన పట్టణ ప్రజలు ఖాకీమాటున ఉన్న కారుణ్యాన్ని చూసి సలాం చేశారు. ఏది ఏమైనా పోలీస్ డిపార్ట్మెంట్ అంటే ఒకింత భయాన్ని ఏర్పరచుకున్న సమాజంలో పోలీసులు అంటే తమ రక్షకులు తమ శ్రేయోభిలాషులని సమాజానికి తెలిసేలా చేసిన ఎస్ఐ అభిమన్యు ను పుర ప్రముఖులతో పాటు డిపార్ట్మెంట్ అధికారులు కూడా ప్రశంసించారు.

## ఆయన రూటే సపరేట్ - ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్



**విస్సన్నపేట,నవంబర్ 30 (వార్తాప్రభ) :** పరోపకారమే పరమావధిగా సేవే లక్ష్యంగా నిరంతరం శ్రమించే పంచాయతీరాజ్ ఏఈ ఆశీర్వాదం ఆయన రూటే సపరేట్ అని ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ అన్నారు. జీతం డబ్బులతో ఉద్యోగ విరమణ చేస్తున్న వ్యక్తులలో ఆశీర్వాదం ఒకరని ఆయన 26 సంవత్సరాల విధి నిర్వహణలో సెలవులు వినియోగించుకున్నవి చాలా అత్యల్పమని వాడుకోనివే ఎక్కువ అని ఆమె చెప్పారు. పనులలో నాణ్యత ఉంటే ఎం బుక్ రెడీ అయ్యేదని సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు వెల్నెట్ సెంటర్లు సిసి రోడ్ లు తదితరాల నిర్మాణంలో చురుకైన పాత్ర వహిస్తూ కాంట్రాక్టర్ల వద్దకు నిరంతరం వెళ్లి నిర్మాణాలు పూర్తయ్యే వరకు ఎంత శ్రమ పడేవారో వారి బిల్లులు పాస్ అయ్యే విషయంలో కూడా అంతే స్పీడ్ గా బిల్లులు పాస్ అయ్యేందుకు తమ విధులు చిత్తశుద్ధితో నిర్వహించే వారని ప్రజలకు ప్రభుత్వ పరంగా అందించే ప్రాజెక్టులను తమ శాఖ పరిధిలో ఆలస్యం లేకుండా ముందుకు వెళ్లేందుకు అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి మన ఆశీర్వాదం అని ఆయనకు ఆజన్మాంతం ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం కోరుకుంటున్నామని ఆమె చెప్పారు. . ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు పట్టు శాలువాలతో సుగంధారి పరిమళాలు వెదజల్లే పుష్పాల దండలతో ఘన సన్మానం నిర్వహించారు. అనంతరం భారీ విందును ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు డి ఈ లక్ష్మణరావు, ఏవో ప్రసాద్ గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎన్.వి కుటుంబరావు ఏవో అనురాధ ఎంపీటీసీ మేడ తిరుపతిరావు కే చెన్నారెడ్డి తదితరులు విడివిడిగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.

## శ్రీ కోట రాఘవయ్య విద్యాసంస్థలలో అవగాహన సదస్సు



**కోడూరు,నవంబర్ 30 (వార్తాప్రభ) :** నేటి తరం విద్యార్థులకు అవసరమైన అనేక విషయాలు పైన కోడూరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అయిన కె. చాణిక్య చర్చ గోష్టి నిర్వహించినారు అలాగే అనేక చెడు అలవాట్లు గురించి అనగా గుడ్ టచ్ అండ్ బాడ్ టచ్‌బీ డ్రగ్స్ వినియోగము బీ ట్రాఫిక్ రూల్స్ బీసైబర్ క్రైమ్ మరియు ఉమెన్స్ సేఫ్టీ వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు అలాగే అనుకోని సందర్భాలు ఎదురైతే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట రాఘవయ్య విద్యాసంస్థల కరస్పాండెంట్ కోట వెంకటేశ్వరరావు, రవితేజ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ వల్లభనేని వరప్రసాద్, శ్రీ కోట రాఘవయ్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీమతి డి కరుణ శ్రీ కోట రాఘవయ్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కే జగన్ రవితేజ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ కే అనిల్ కుమార్ సీనియర్ అధ్యాపకులు పోతబోయిన వెంకట కృష్ణారావు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నందిగామ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** లబ్ధిదారులకు సామాజిక భద్రతను పెంచే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ మరింత సరళీకృతం చేసిందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తెలిపారు. శనివారం స్థానిక రెండో వార్డులో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ వరుసగా రెండు నెలలు పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో ఆ మొత్తాన్ని ఒకేసారి చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం కలిపించిందన్నారు. అదేవిధంగా పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తి మరణిస్తే అతని భార్యకు మరుసటి నెలలోనే వితంతు పెన్షన్ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం...

- ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్





**సత్తుపల్లి, నవంబర్ 30 (వార్తాప్రభ) :** సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో సుమారు 34 సం.లుగా విధులు నిర్వహిస్తూ శనివారం రోజున పదవి విరమణ చేయుచున్న మహమ్మద్ అఫ్జల్ ( ఈ పి ఆపరేటర్ ), ఆర్.కృష్ణం రాజు ( సర్వే మజ్దూర్ ) , ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి ఇంచార్జ్ ఫిట్ సెక్రటరీ ఐ.వి రెడ్డి ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని అభినందన జ్ఞాపికను అందజేసి పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఫ్జల్ , కృష్ణంరాజు గత 34 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో నియామకమై రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు. సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన ఉద్యోగులు అఫ్జల్ , కృష్ణంరాజు అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కమిటీ నాయకులు జె.రాజేశ్వరరావు , బ్రాంచ్ నాయకులు కాసర్ల సమ్మయ్య , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సురేష్ , అశోక్ , రామస్వామి , చంద్రశేఖర్ , తిరుమలరావు , చాంద్ , మురళి , రాజశేఖర్ , బాలకృష్ణ , రఫీ , కుమారస్వామి , శ్రీనివాసరావు , రాము , కాల్వల శ్రీనివాస్ , సత్యనారాయణ , భూక్య రమేష్ , మోహన్ రావు , కట్ట కృష్ణ , కాజా , రమేష్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ రంగారావు



**కూకట్‌పల్లి,నవంబర్ 30 (వార్తాప్రభ) :** కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ హరి కృష్ణయ్య రిటైర్మెంట్ సందర్భంగా సర్కిల్ ఆఫీసులో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కృష్ణయ్య కూకట్ పల్లి సర్కిల్ వచ్చినప్పటి నుంచి మాకు ప్రజలకు సహాయ సహకారాలు అందించి అభివృద్ధిలో పాలు పంచుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ రిటైర్మెంట్ అయినందుకు బాధగా ఉందని తెలుపుతూ మరి రాబోయే రోజులు పూర్తిగా కుటుంబ సభ్యులకి సమయం ఇచ్చి సంతోషంగా ఉండాలని కోరారు.

## ఒక్కరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ..



**వీరులపాడు, నవంబర్ 30 (వార్తాప్రభ) :** వీరులపాడు మండలం, జుజ్జూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజాము నుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మార్వో షేక్ హుస్సేన్ తాసిల్దార్. రేపు ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేస్తుండటంతో పింఛన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## బాల్యవివాహ రహిత భారతదేశం కొరకు ప్రతి ఒక్కరూ కృషీ చేయాలి

● ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుధారాణి ● మండల న్యాయసేవాధికార కమిటీ, గుడివాడ వారీ ఆధ్వర్యాన న్యాయ విజ్ఞాన సదస్సు..





గుడివాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాసంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం ఈనెల 30వ తేదీన స్థానిక ఏలూరు రోడ్ లోని గురు రాజు హోమియోపతి కళాశాల నందు మండల న్యాయసేవాధికార కమిటీ, గుడివాడ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సుధారాణీ గారి అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా :- 1. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఎవరైనా ఉన్నట్లైతే వారిపట్ల సానుభూతి కలిగి ఉండాలని, వారిని సమాజంలో అవహేళనగా చూడరాదని.. 2. ర్యాగింగ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎదుటివ్యక్తిని శారీరకంగా గాని, మానసికంగా గాని వేధించరాదని అలా చేసినట్లైతే వారికి చట్టంలో కఠినశిక్షలు ఉన్నాయని.. 3. మత్తు పదార్థాలను ఎవరూ వినియోగించరాదని, వాటికి ఎవరూ బానిసలు కాకుడదని.. 4. బాల కార్మికులు ఎవరైనా కనిపించినపుడు వారిని ఐసిడిఎస్ అధికారులకు అప్పగించాలని వారికి చట్టంలో ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయని.. 5. బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా బాల్యవివాహాలు చేస్తుంటే తప్పకుండా ప్రభుత్వ అధికారులకు తెలియజేయాలని బాల్యవివాహరహిత భారతదేశం కొరకు మనమందరం కృషి చేయాలని, విద్యార్థులందరి చేత "బాల్య వివాహరహిత భారతదేశం ప్రతిజ్ఞ" చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, పోలీసు అధికారులు, పానెల్ లాయర్లు సి.హెచ్ కుటుంబరావు, ఎం.వి సౌదామణి, బి. విమలాదేవి, డి. శివరామకృష్ణ, సిహెచ్ సాయిగణేష్ మరియు పారాలీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజశేఖర స్వామి వారి సన్నిధిలో వైభవముగా లక్ష బిళ్వార్చన, లక్ష దీపారాధన..

● పూజలో పాల్గొన్న ఆలయ ఈ.వో. యార్లగడ్డ వాసు -పద్మ దంపతులు..





గుడివాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా, అవనిగడ్డ (మం) & గ్రామంలో వున్న శ్రీ రాజశేఖర స్వామి వారి దేవస్థానంలో కార్తీకమాస, త్రయోదశి సందర్భముగా శ్రీ స్వామి వారికి వైభవముగా లక్ష బిళ్వార్చన, సహస్ర దీపారాధన మరియు ఉభయ దాతలు, కార్తీక అన్నసమారాధన, కార్యక్రమాలు వైభవముగా నిర్వహించారు. తదుపరి ఉభయ దాతలకు వేద పండితులచే ఆశీర్వచనం జరిగినవి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.వో. యార్లగడ్డ వాసు -పద్మ దంపతులు, ఆవనిగడ్డ డి.ఎస్.పి. మురళీమోహన్ గారి దంపతులు, ప్రముఖ లాయర్ సనకా రఘురామ్ ప్రసాద్ దంపతులు మరియు వీరమల్లు నాగరాజు దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు, ఘంటసాల పవన్ కుమార్ శర్మ, ఆలయ సిబ్బంది పి. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం లో శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ చండీ హెూమ పూజలు



గుడివాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) :పట్టణం మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో కార్తీకమాస ముగింపును పురస్కరించుకొని శనివారం ఉదయం శ్రీ లక్ష్మీ గణపతి మరియు శ్రీ చండీ హెూమ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చక బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన హెూమ పూజలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం హెూమగుండంలో వేద పండితులు పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థం దేవస్థానంలో శ్రీ లక్ష్మీ గణపతి మరియు శ్రీ చండీ హెూమ పూజలు నిర్వహించినట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్ తెలియజేశారు. అనంతరం 500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు కూడా నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. హెూమ పూజల్లో శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన ఇవో యార్లగడ్డ వాసు, అర్చక బృందం, కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత అన్నదాన పథకానికి రూ. 10వేల 116లు..



గుడివాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) : స్థానిక పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం దూర ప్రాంత భక్తులకు మరియు తలనీలాలు సమర్పించిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహణ నిమిత్తం గుడివాడ వాస్తవ్యులు అడుసుమిల్లి లక్ష్మీనారాయణ దంపతులు శాశ్వత అన్నదాన పథకం నిమిత్తం 10,116/- రూపాయలు విరాళంగా అందజేశారు. సదరు విరాళం సొమ్మును దేవస్థాన పేరు మీద గల శాశ్వత అన్నదాన పథకం అకౌంట్ నందు ఎఫ్ఐఆర్ గా జమ చేయబడునని ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల వేణుగోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. దానాల్లో గొప్పదానం అన్నదానం అని సదరు అన్నదాన కార్యక్రమానకు భక్తులు అందించే విరాళముల ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్విరామంచబడుచున్నది, విరాళదాతలకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తూ శ్రీ స్వామివారి శాసన వస్త్రము ప్రతిమ అందజేసారు.

## ఈనెల 7వ తేదీన సెమీ క్రిస్మస్ ఉత్సవ మిలాప్



గుడివాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) : స్థానిక గుడ్ మెన్ పేట లోని బాబు జగ్జీవన్ రామ్ బ్లెస్సింగ్ హెూమ్ దగ్గర ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ పెద్దలు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి, 15వ సెమీ క్రిస్మస్ ఉత్సవ మిలాప్ కరపత్రమును విడుదల చేశారు. ఈనెల 7వ తారీఖు సాయంత్రం 5గం 30 ని॥కు స్థానిక ఎన్టీవో హోం నందు నిర్వహించబడును అని పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. నియోజవర్గంలోని మాదిగ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కంచర్ల సుధాకర్, వెంపటి సైమన్, అత్తోట సాల్మన్ రాజు, అడ్డంకి మాణిక్యాలరావు, తాళ్లూరి ప్రశాంత్, పసలాది శేఖర్, గంధం సైమన్ బాబు, మామిళ్ల ఎలీషా, కొడాలి బాబు, పరిసిపోగు పోలయ్య, సామ్యూల్ మొదలగు వారు పాల్గొన్నారు.

# తారకరామా ఎత్తిపోతల పథకం నిర్వహణకు నిధులివ్వాలి

● రామరాజ్య నగర్ రైల్వే కట్ట నివాసితు లకు జక్కంపూడిలో ఫ్లాట్స్ ఇవ్వాలి

● మైలవరం నియోజకవర్గ సమస్యలపై డి.ఆర్.సి సమావేశంలో ప్రస్తావించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు





విజయవాడ/మైలవరం,నవంబర్ 30 (వార్తాప్రభ) : తారకరామా ఎత్తిపోతల పథకం నిర్వహణకు నిధులి వ్వాలనీ,రామరాజ్య నగర్ రైల్వే కట్ట నివాసితులకు జక్కంపూడిలో ఫ్లాట్స్ ఇవ్వాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కోరారు. విజయవాడలో జలవనరుల శాఖ ఆవరణలోని రైతు శిక్షణ కేంద్ర భవనం లో ఏపీ ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య మంత్రి మరియు ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా సమీక్ష కమిటీ (డి. ఆర్.సి ) సమావేశం శనివారం నిర్వ హించారు.ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మైలవరం నియోజకవర్గంలో పలు ప్రధాన సమస్యలను,యుద్ధప్రాతిపదికన చేపట్టవలసిన పనులను జిల్లా ఇంచార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు.సెప్టెంబర్ మాసంలో సంభవించిన వరదలకు మైలవరం నియోజకవర్గం పూర్తిస్థాయిలో తీవ్రంగా నష్టపోయిందన్నారు.ఎంతోమంది ప్రజల ఇళ్ళు నీట మునిగాయన్నారు.కానీ నష్ట పరిహారం ఇంకో 2 శాతం మంది కి ఇవ్వాల్సి ఉందన్నారు.మైలవరం పట్టణంలోని ఎల్.హెచ్ రెడ్డి కాంప్లెక్సులో మునిగిపో యిన వ్యాపారులకు కూడా నష్ట పరిహారం ఇవ్వాల్సి ఉందన్నారు.వారం రోజులలో వరద బాధితులందరికీ సంపూర్ణంగా నష్టపరిహారం ఇవ్వాలన్నా రు.జె.ఎన్.ఎన్.యు. ఆర్.ఎం కాలనీ వాసులకు వి.ఎం.సి నుంచి తాగునీరు ఇవ్వాలనీ,విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి జె.ఎన్.ఎన్. యు.ఆర్.ఎం కాలనీ వాసులకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి తాగునీరు ఇవ్వాలన్నారు. భౌగోళికంగా ఆ ప్రాంతంలో నివసించే వారంతా విజయవాడలోనే ఉంటున్నారని వెల్లడించారు.30 వేల మంది ఓటర్లు ఉండగా మైలవరం నియోజకవర్గంలో 13 వేల మంది ఓటర్లు మాత్రమే వున్నారన్నారు.అక్కడ నివసించే వారికి కనీసం మౌలిక సదుపాయాల కల్పన,పారిశుద్ధ్య నిర్వహణ, వీధిదీపాల ఏర్పాటు బాధ్య త వి.ఎం.సి వారిదేనన్నారు. దీనిపై విఎంసి కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టాల ని ఎమ్మెల్యే వసంత కోరారు.

**వరదల తాకిడికి మైలవరం నియోజక వర్గంలో అపార నష్టం జరిగింది:** సెప్టెంబర్ నెలలో అకాల వరదల కారణంగా మైలవరం నియోజకవర్గం తీవ్రంగా నష్టపోయిందన్నారు. దాదాపు గా అన్ని చెరువుల కట్టలు తెగిపోయా యనీ,వాగులకు గండ్లు పడ్డాయన్నారు. రహదారులు చాలావరకు పూర్తిగా ధ్వంసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు వ్యవసాయ ఉత్పత్తు లను తరలించడానికి, సామాన్య ప్రజలు రాకపోకలకు ఎన్నో అవస్థలు పడుతు న్నారనీ,తక్షణమే శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు, రహదారుల అభివృద్ధి యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరారు.

**తారకరామా లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణ కు నిధులివ్వాలి:** మైలవరం మెట్ట ప్రాంతానికి సాగునీటి వరప్రదాయిని అయిన తారకరామా ఎత్తిపోతల పథకం నిర్వహణకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వి.టి.పి.ఎస్ రిటర్న్ వాటర్ ను ఎత్తిపోయడం ద్వారా ఈ పథకం కింద 13,800 ఎకరాలలో ఆయకట్టు సాగుతుందన్నారు. 2019లో రూ.75 లక్షల వ్యయంతో మోటర్లకు మరమ్మత్తు లు చేపట్టినట్లు పేర్కొన్నారు.కాని కాంట్రాక్టర్ కు ఒక రూపాయి కూడా బిల్లు ఇప్పటికీ ఇవ్వలేదన్నారు.పథకం నిర్వహణకు నిధులు లేక సాగునీటి సరఫరాలో ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు.ప్రస్తుతం రూ 1.25 కోట్లు అంచనాలతో ప్రతిపాదనలు రూపొందిం చడం జరిగిందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా దీనిని పరిగణలోకి తీసుకొని తక్షణమే నిధులు కేటాయించాలని కోరారు.

**తుమ్మలపాలెం ఎత్తిపోతలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలి:** ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం వద్ద బ్రిటీష్ కాలం నాడు ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ కు బిల్లు లు చెల్లించలేదన్న ఉద్దేశంతో, రూ.25 కోట్లకు బకాయిలు ఉన్న దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారని, దీనివల్ల రైతులకు సాగునీటి ఇబ్బంది కలిగిందని ఎమ్మెల్యే కృష్ణ అన్నారు.ప్రస్తుతం పంట చివరి దశలో ఉన్నందున తక్షణమే విద్యుత్ పునరుద్ధరించాలని కోరారు. దీనికి బిల్లులు ఇకపై రాకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు.

**మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలి:** మైలవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో తక్షణమే తగిన సౌకర్యాల ను కల్పించాలని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు.ఆసుపత్రిలో డెలివరీలు సమయంలో జనరేటర్ లేకపోవటం వల్ల ఇబ్బంది కలుగుతుందన్నారు.పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం స్లాబ్ నుంచి వర్షం నీరు లీకు అవుతుందన్నారు. ఆసుపత్రిలో ఎక్విప్మెంట్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు.సర్జన్స్ కొరత కూడా ఉందన్నారు.ఇక్కడ డయాలసిస్ సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని కోరారు.

**రామరాజ్య నగర్ రైల్వే కట్ట బాధితు లకు ఫ్లాట్స్ కేటాయించాలి:** గొల్లపూడి శివారు రామరాజ్య నగర్ ఏరియాలో పాత రైల్వే కట్ట వద్ద రైల్వే కి సంబంధించిన 630 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, ఇటీవల రైల్వే అధికారులు వారందరినీ ఖాళీ చేయిం చాలని ఆదేశించారన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలైన వారందరికీ జక్కంపూడిలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఫ్లాట్ లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

**బుడమేరు ఆధునికీకరణ, వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ పనులు చేపట్టాలి:** బుడమేరు ఆధునీకరణ పనులు చేపట్టడంతో పాటు శిధిలావస్థకు చేరిన వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ గేట్లు మరమ్మతులు చేపట్టాలని కోరారు. తాజాగా కృష్ణాడెల్టా ఆయకట్టుకు పట్టిసీమ నీటి విడుదలతో కొండపల్లి శాంతినగర్ వద్ద బీడీసీ నుంచి లీకేజీల కారణంగా 10 ఎకరాల వ్యవసాయ భూమి నీట మునిగిందని, అక్కడ బాధిత రైతులకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు.

**కొండపల్లి ఖిల్లాను అభివృద్ధి చేయాలి:** ఎంతో చారిత్ర కలిగిన కొండపల్లి ఖిల్లా ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతంలో చాలామంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయ ని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో కొండపల్లి ఖిల్లా పై ఓసారి మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు అందరూ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయకుండా చేతులు దులుపుకున్నార ని తెలిపారు.కొండపల్లి ఖిల్లాకు వెళ్లేందు కు రహదారి అభివృద్ధి చేసేందుకు ఎంపీ నిధులను మంజూరు చేయాలని కోరారు.గతంలో పర్యటకులను ఆకర్షించే విధంగా లేజర్ షోను కూడా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కొండపల్లి ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా అందరం అడుగులు వేయాలన్నారు.లేదంటే ఖిల్లా అసాంఘి క కార్యక్రమాలకు అడ్డాగా మారుతుంద ని పేర్కొన్నారు.

**సీఎం చంద్రబాబు సంకల్పానికి అనుగుణంగా పని చేద్దాం:** రాష్ట్ర పునఃనిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పా నికి అను గుణంగా పని చేసి జిల్లా ను ప్రగతిబాటలో పయనింప చేద్దామన్నా రు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడంతో పాటు, మౌలిక సదుపాయా లు కల్పించటంలో ముఖ్య భూమిక పోషించాలని శాసనసభ్యులు కృష్ణప్రసాదు కోరారు.ఈ సమావేశంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చి న్ని),జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ప్రభుత్వ విప్ లు తంగిరాల సౌమ్య,యార్లగడ్డ వెంకట్రావు,ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, వి.ఎం.సి కమిషనర్ ధ్యానచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాము పుట్టినరోజు వేడుకల కామన్ డి.పి ఆవిష్కరణ..

● నియోజకవర్గ నాయకుడు అభివృద్ధి ఆకాంక్షితుడు..

● పేరుతో ఇమేజ్ డిజిటల్స్ రూపొందించిన కామన్ డి.పి..

● కూటమి నేతలతో కలిసి లోగోను ఆవిష్కరించిన టిడిపి నేత తులసి..



గుడివాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) : డిసెంబర్ ఒకటవ తేదీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు సందర్భంగా ఇమేజ్ డిజిటల్స్ నిర్వహకుడు కందుల రవి ఆధ్వర్యం లో రూపొందించిన సామాజిక మాధ్యమాల కామన్ డి.పి.ను గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో టిడిపి నాయకులు కామేపల్లి తులసిబాబు కూట మి నేతలతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఇమేజ్ నిర్వాహకులు కందుల రవి మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఎంతో అభిమానించే ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజును పురస్కరించుకొని అభిమానులు తమ సామాజిక మాధ్యమాల్లో స్టేటస్ గా పెట్టుకునేందుకు అనేక ప్రత్యేకతలతో కామన్ డీ.పీ రిపొందించినట్లు ఆయన తెలిపారు. గుడివాడ అభివృద్ధికి ఎమ్మెల్యే రాము చేసిన కృషిని.. ప్రతిబింబించేలా రైతులకు, పేద ప్రజలకు ఆయన చేసిన సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ కామన్ డిపి రూపొందించామన్నారు. ఆరు నెలల కూటమి ప్రభుత్వంలో ప్రజలు ట్రైలర్ మాత్రమే చూశారని గుడివాడ అభివృద్ధి.. ప్రజల మంచి కోసం రానున్న రోజుల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరిన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తారని ఈ సందర్భంగా కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, కంచర్ల సుధాకర్, కడియాల గణేష్, పంచకర్ల మహేష్, రెడ్డి షణ్ముఖ, అట్లూరి వెంకటేశ్వరరావు, అల్లాడ శ్రీనివాస్, సమ్మెట బ్రహ్మాజీ, జనసేన పార్టీ నాయకులు పులపా మహేష్ పలువురు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాపు సామాజిక వర్గ ఐక్యతను చాటి చెప్పండి: వేదవ్యాస్



పెడన,నవంబర్ 30 (వార్తాప్రభ) : వంగవీటి మోహనరంగా జయంతికి విగ్రహాలకు పూలమాలలు వేయటం పాలాభిషేకాలు చేయడమే కాకుండా వంగవీటి మోహన రంగా ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేదవ్యాస్ పిలుపునిచ్చారు. పెడన నియోజకవర్గ కాపు నిర్మాణ క్షేమసేన ఆధ్వర్యంలో వన సమారాధన బల్లిపర్రులో శనివారం జరిగింది.రాజకీయాలకు అతీతంగా కాపు సామాజిక వర్గంలో వెనుకబడి ఉన్నటువంటి వారిని ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకోలేని పిల్లలను చదివించే దిశగా మనం కృషి చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ పిలుపునిచ్చారు.ఈ సామాజిక వర్గం ద్వారా వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నటువంటి వారిని ఒక సేవా సంస్థ ఏర్పాటు చేసి దాని ద్వారా వీళ్ళందరికీ సేవలు చేయాలని ఆయన కోరారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముఖ్య కారణం కాపు సామాజిక వర్గ నాయకులు ముఖ్య పాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దూలం నాగేశ్వరరావు బోలిశెట్టి సత్యనారాయణ బూరగడ్డ కిషన్ తేజ వంగవీటి శాంతన్ కుమార్ సోడిశెట్టి బాలాజీ ఇల్లూరి సుగుణబాబు ఎస్ వి బాబు మొటేపల్లి రత్నరావు బత్తిన హరి రామ్ కొండా జక్కా ధర్మరాయుడు పుప్పాల నరసింరావు పండ్రాజు లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



కంకిపాడు,నవంబర్ 30 (వార్తాప్రభ) : మండల కేంద్రమైన కంకిపాడు లోని భద్రాచలం వారి వీధులు ఎనర్జీ ఎస్ మరియు పంచాయతీ నిధులు 25 లక్షలతో సిసి రోడ్ మరియు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుదిమల్ల రవీంద్ర పాల్గొని పూజా కార్యక్రమాలనుంచి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ సహకారంతో మండలంలోని గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణ పనులను ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చలవాది రాజా, పులి శ్రీనివాసరావు, గోగినేని రమణ, కొండ నాగేశ్వరరావు, బొర్ర వెంకట్, వణుకూరి విక్రం తదితరులు పాల్గొన్నారు.

## హై స్కూల్ స్థల సేకరణకు 40,000 వేల విరాళం




కోడూరు,నవంబర్ 30 (వార్తాప్రభ) : కోడూరు మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో హై స్కూల్ నిర్మాణానికి స్థల సేకరణకు గ్రామస్తుల వద్ద నుంచి 40 వేల విరాళాలు వచ్చినట్లు పాఠశాల ఉపాధ్యాయులు పెరవలి రాంబాబు తెలిపారు. శనివారం పాఠశాల యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో మనబడి-మనభాధ్యత కార్యక్రమంలో భాగంగా ఇరాలి గ్రామం తరపున ఇరాలి గ్రామ పెద్దలు 40,000/-రూపాయలు విరాళం అందించారన్నారు. వీరి సహృదయ దాతృత్వం కు పాఠశాల కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అద్దంకి పాండురంగారావు ,దేవన బోయిన వెంకటేశ్వరరావు గంజాల సుందర రావు ఉపాధ్యాయులు అమరచంద్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే - బోడె



కంకిపాడు,నవంబర్ 30 (వార్తాప్రభ) : లబ్ధిదారులకు పారిదర్శకంగా పెన్షన్లు పంపిణీ చేసేందుకు తెలుగుదేశం ప్రభుత్వం మరింత సరలీకృతంగా చర్యలు చేపట్టిందని పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడు లోని బీబీనగర్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా రెండు నెలలు పెన్షన్ తీసుకోకపోయిన మూడో నెలలో మొత్తం పెన్షన్ ఒకేసారి ప్రభుత్వం చెల్లించేందుకు అవకాశం కల్పించిందన్నారు. పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తి మరణిస్తే అతను మరుసటి నెలలోనే వితంతు పెన్షన్ వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. కంకిపాడు మరియు ఇతర గ్రామాలలో ఉదయం నుంచి పెన్షన్ పంపిణీ కార్యక్రమం జోరుగా సాగింది సుమారు 80% పెన్షన్ పంపిణీ వ్యక్రియ పూర్తయిందని ఆయా గ్రామాల పంచాయతీ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బాకీ రమణ, ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి, ఎంపీపీ నెరసు రాజ్యలక్ష్మి, ఎంపీడీవో అనూష, తెలుగుదేశం పార్టీ నాయకులు సూదిమల్ల రవీంద్ర, తుమ్మలపల్లి హరికృష్ణ, పులి శ్రీనివాసరావు, గోగినేని రమణ, చలవాది రాజా, వణుకూరి విక్రమ్, వెంకట్, పంచాయతీ మరియు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలో టాప్ ప్లేస్ లో నిలిచిన మైలవరం

మైలవరం,నవంబర్ 30 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో మైలవరం మండలం టాప్ ప్లేస్ లో నిలిచింది.ఈ మండలంలో నవంబర్ నెలకు సంబంధించి మొత్తం 9602 పెన్షన్లు మంజూరు కాగా శనివారం ఒక్కరోజే అత్యధికంగా 9218 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందజే యడంతో 96 శాతంతో జిల్లాలోనే మైలవరం మండలం మొదటి స్థానంలో నిలిచిందని ఎంపీడీవో పి.అనురాధ తెలిపారు.వివిధ పెన్షన్ల రూపంలో మండలానికి రూ.4,08,17,500 లు మంజూరు అయ్యాయని, వీటిలో శనివారం రూ. 3,91,41,500 లు లబ్ధిదారులకు అందజేయడం జరిగింద న్నారు.రెండు మూడు స్థానాలలో తిరువూరు (అర్బన్),జి.కొండూరు మండలాలు ఉన్నాయి.

## చెరువులపై మోటార్ల దొంగల ముఠాను అరెస్టు చేసిన నందివాడ పోలీసులు..

● 34 విద్యుత్ మోటర్లు రికవరీ చేసిన పోలీసులు..



గుడివాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా నందివాడ మండలంలో నలుగురు సభ్యుల విద్యుత్ మోటర్ల దొంగల ముఠాను మండల పోలీసులు పట్టుకున్నారు. ముఠా సభ్యుల వద్ద నుండి రూ. 3.16 లక్షల విలువ చేసే 34 మోటార్లు.. ఓ కారు, బైక్ ను నందివాడ పోలీసుల స్వాధీనం చేసుకున్నారు. చోరీ వివరాలు గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు మీడియాకు వెల్లడించారు. ఈనెల 20వ నుండి మండలంలోని ఆక్వా చెరువులపై విద్యుత్ మోటార్లు చోరీలకు గురవుతున్నట్లు అందిన వరుస ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టామన్నారు. చోరీలకు పాల్పడుతున్న ముఠా సభ్యులను.. గుర్తించి వారి వద్ద నుండి చోరీకి గురైన మోటర్లను రికవరీ చేసినట్లు సి.ఐ సోమేశ్వరరావు తెలియజేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# పుల్లూరులో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం

● తుఫాను నేపధ్యంలో రైతులు తమ ధాన్యాన్ని జాగ్రత్తగా పట్టాలతో భద్రపరచుకోండి-ఏవో సంధ్యారాణి




**మైలవరం,నవంబర్ 30 (వార్తాప్రభ) :** మండలంలోని పుల్లూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం నందు శనివారం కొనుగోలు ప్రక్రియ ను మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యా రాణి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆమె పిఏసిఎస్ సిబ్బందికి, టెక్నికల్ అసిస్టెంట్ల కు కొన్ని సూచనలు చేశారు. రైతులు వరి పంట కోసిన వెంటనే తేమ శాతం చూసి వారికి తగు సూచనలు చేయాలన్నారు. తుఫాను నేపధ్యంలో రైతులు తమ ధాన్యాన్ని జాగ్రత్తగా పట్టాలతో భద్రపరుచుకోవాలని సూచిం చారు. మండలంలోని అన్ని రైతుసేవా కేంద్రాలయందు ధాన్యం కొనుగోలుకేంద్రా లు ప్రారంభించటం జరిగిందనీ, రైతులు వినియోగించుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి కావలసిన గోనెసంచులు అన్ని పిపి సి లలో అందు బాటులో ఉన్నాయని రైతులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వజ్రాల కుమార్ రెడ్డి, పిఏసిఎస్ సెక్రటరీ కృష్ణ,వి ఏ ఏ లు, రైతులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన మెరుగుమాల బ్రహ్మయ్య..



**గుడివాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుల పిలుపు మేరకు శనివారం కూటమి పార్టీల నాయకులు, సచివాలయం సిబ్బంది తో కలిసి మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ మెరుగుమాల బ్రహ్మయ్య 36వ వార్డులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆనందంగా సంతోషంగా ఉండాలనిదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. లక్షలాదిమంది వృద్ధులు దివ్యాంగులు వితంతువులు, చేనేత కార్మికులు, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారికి సామాజిక పింఛన్లు ఇస్తున్న ఘనత రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వంకు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి సురేష్, సచివాలయం అడ్మిన్ సెక్రటరీ ప్రసన్న వల్లి తదితరులు పాల్గొన్నారు.

# పాల రైతుల పురోభివృద్ధి టిడిపి ప్రభుత్వంలోనే జరిగింది

● మాజీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రబాబు




**పెడన,నవంబర్ 30 (వార్తాప్రభ) :** పాల రైతుల పురోభివృద్ధి టీడీపీ ప్రభుత్వం లోనే జరిగిందని మాజీ రాజ్యసభ సభ సభ్యుడు కనకమేడల రవీంద్రబాబు అన్నారు. పెడన మండలం పెనుమల్లి గ్రామంలో శనివారం నాడు పాల సహకార సంఘ భవనం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ భవనానికి ఆయన 4.25 లక్షలు విధులను మంజూరు చేశారు. మొత్తం సుమారు 9 లక్షల రూపాయలతో భవనాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా విజయ కృష్ణ ఫంక్షన్ హాల్ లో పాలసంఘం అధ్యక్షుడు జిల్లా పాలకవర్గ సభ్యుడు అర్జా వెంకట నగేష్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మరో ముఖ్య అతిథి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ అర్జా నగేష్ అంచలంచెలుగా ఎదుగుతూ పైకి వచ్చారన్నారు. స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రైతాంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాసు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి గతంలో తాను శాశ్వత సభ్యునిగా ఉన్నప్పుడు సహకారం అందించానన్నారు. కృష్ణా జిల్లా పాల సంఘం చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్టీ రామారావు దగ్గరనుంచి ఇప్పటివరకు పాల ఉత్పత్తిదారుల కోసం టిడిపి ప్రభుత్వమే పని చేసిందన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేనంత ధరను రైతులకు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నగేష్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులందరినీ ఘనంగా సత్కరించారు. లక్ష రూపాయిలు విరాళం ఇచ్చిన నగేష్ సోదరులను జిల్లా చైర్మన్ చలసాని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ యం డి కొల్లి ఈశ్వర్ బాబు జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్ బాబు పాల సంఘాల అధ్యక్షులు జన్ను సీతయ్య మోత్కూరు వెంకటేశ్వరరావు ఊచా జ్వాలా బాబు అత్మూరి రత్నమోహనరావు నందమూరు సుబ్బారావు మండల టిడిపి అధ్యక్షుడు చెలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ మండల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుడిసేవ రామారావు తెలుగు యువత అధ్యక్షుడు కట్టా సతీష్ కాగిత లక్ష్మయ్య అర్జా పాండురంగారావు అత్మూరి వెంకటేశ్వరావు కొట్టే సురేష్ అంకెం వీర వెంకటేశ్వరరావు కాగిత వాసు చెన్నూరు శేఖర్ పామర్తి వెంకటేశ్వరరావు చింతల వెంకటరత్నం కన్నెపోటి సాయికిరణ్ గుడ్లల్లేరు పాలశీతల కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సూపర్వైజర్లు వేతన కార్యదర్శిలు పాల్గొన్నారు

# ఆర్థిక భరోసా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

● మైలవరం నియోజకవర్గంలో 37,744 మందికి పెన్షన్లు పంపిణీ

● మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 30 (వార్తాప్రభ) :** మైలవరం నియోజకవర్గంలో 37,744 మందికి డిసెంబరు మాసంలో రూ.15,98,31,000 ల పింఛన్ సొమ్ము పంపిణీ చేస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ సొమ్మును ఆయన శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చుతోందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధితో పాటు పేదల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ప్రతినెలా ఠంచనుగా 1వ తేదీన తెల్లవారుజామునే తలుపు తట్టి పేదల ఇళ్లకే నేరుగా పింఛన్ల సొమ్ము అందజేస్తున్నారన్నారు. ఒకవేళ 1వ తేదీ ఆదివారం అయితే ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడి వారికి సొమ్మును అందజేసి, భరోసా కల్పించారు. ఈ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గుంటుపల్లిలో టిడిపి సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

● తెలుగుదేశం పార్టీ శాశ్వతసభ్యత్వం పొందిన నల్లూరు నాగసుజిని



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 30 (వార్తాప్రభ) :** ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన నల్లూరు నాగసుజిని తెలుగుదేశం పార్టీ శాశ్వతసభ్యత్వాన్ని స్వీకరించారు. మొబైల్ ఫోన్లో డిజిటల్ పేమెంట్ ద్వారా రూ.1 లక్ష రూపాయల సొమ్మును చెల్లించారు. సభ్యత్వం నమోదు అనంతరం దానికి సంబంధించిన డిజిటల్ రశీదును మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం గుంటుపల్లిలో ప్రత్యేకంగా జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందజేశారు. మైలవరం నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కూడా శాశ్వత లేదా సాధారణ సభ్యత్వాలను విస్తృతంగా నమోదు చేసుకోవాలని శాసనసభ్యులు కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. వాట్సాప్, టెలిగ్రామ్, తెలుగుదేశం పార్టీ వెబ్సైట్ లింక్ క్లిక్ చేస్తే క్షణాల్లో మీ టీడీపీ సభ్యత్వం నూతనంగా నమోదు మరియు రెన్యువల్ అవుతుందని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని ఇప్పుడు మీ మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ నుంచి వాట్సాప్ ద్వారా అయితే bit.ly/4eK2Lj5 లింక్ ను, లేదా telugudesam.org/membership-2024 వెబ్ సైట్ లింక్ ద్వారా ఆన్ లైన్లోనే తీసుకోవచ్చున్నారు. లేదా పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చని శాసనసభ్యులు కృష్ణప్రసాద్ వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మెకానిక్ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● మెకానిక్ సోదరుల కృతజ్ఞత పూర్వక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము.. ఏపీ ఎస్.డబ్ల్యూ.సి చైర్మన్ రావి

**గుడివాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మెకానిక్ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఏపీ మెకానిక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కృతజ్ఞతపూర్వక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో మెకానిక్ సోదరులు పాల్గొన్నారు. సుదీర్ఘ కాలంగా మెకానిక్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఏపీ మెకానిక్ యూనియన్ నాయకులు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడారు.. మెకానిక్ సోదరుల కష్టాలు.. వారి కుటుంబ పరిస్థితులపై నాకు అవగాహన ఉందనీ ఎమ్మెల్యే రాము అన్నారు. ఇదే స్ఫూర్తితో మెకానిక్ సోదరులందరూ కలిసికట్టుగా ముందుకు వెళితే.. కార్పొరేషన్ కూడా సాధించుకోవచ్చని రాము అన్నారు. ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మెకానిక్ సోదరులకు మేలు చేసే దిశగా తామంతా కృషి చేస్తామని పేర్కొన్నారు. సోదరుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని రావి హామీ ఇచ్చారు. అనంతరం మెకానిక్ సోదరుల సమస్యలపై.. ఎమ్మెల్యే రాముకు యూనియన్ నాయకులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నోట్ పుస్తకాలు, విద్యార్థుల స్టడీ మెటీరియల్తో యూనియన్ నాయకులు ఎమ్మెల్యే రామును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐలా చైర్మన్ లింగం ప్రసాద్, టిడిపి నాయకులు సయ్యద్ గఫార్, చేకూరు జగన్మోహన్రావు,ఆంధ్రప్రదేశ్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నభి గోరి, కృష్ణాజిల్లా అధ్యక్షుడు ఎండి. అక్బర్ బాషా, కార్యదర్శి వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు అంకాల సుబ్బారావు, నాగేశ్వరరావు, అన్సారి, దినేష్, పి మధు, డానియల్, శ్రీనివాసరావు, ఫణి, బంటుమల్లి నాయకులు అహ్మద్ బాజీ, పెడన నాయకులు షేక్ జానీ, ముదినెపల్లి నాయకులు నాగరాజు, కలుదుండి నాయకులు ప్రసాద్, గుడ్లవల్లేరు నాయకులు రవి, గన్నవరం నాయకులు వీ.రవికుమార్, పామర్రు నాయకులు పి. రామాంజనేయులు, ఉయ్యూరు నాయకులు ఎం. జగన్నాథం, గుడివాడ నాయకుల సింహాచలం, జోజి బాబు, కృష్ణాజిల్లా పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన మెకానిక్ వర్కర్స్ పాల్గొన్నారు.



# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఎన్టీఆర్ స్టేడియం స్కేటింగ్ క్రీడాకారులు

● క్రీడాకారులను అభినందించిన కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు.. ● రాష్ట్రంలోనే అత్యుత్తమ స్థాయిలో క్రీడాకారులకు శిక్షణ : వైస్ చైర్మన్ యలవర్తి



**గుడివాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** నవంబర్ నెల ఆరవ తేదీ నుండి 8వ తేదీ వరకు మంగళగిరిలో జరిగిన 36వ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్న ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారుల్లో 52 మంది ప్రతిభ చూపి బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారు. పోటీల్లో ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించిన 16మంది స్టేడియం స్కేటింగ్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్ శనివారం ఉదయం అభినందించారు. ఈ సందర్భంగా జాతీయ స్కేటింగ్ కోచ్ గా ఎంపికైన.. స్టేడియం కోచ్ రాజును యలవర్తి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు డిసెంబర్ 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు కోయంబత్తూరులో జరిగే 36వ నేషనల్ ఛాంపియన్షిప్ రోలర్ హాకీ స్కేటింగ్ పోటీలకు వివిధ విభాగాల్లో 16 మంది స్టేడియం క్రీడాకారులు ఎంపిక కావడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు అందిస్తూ. జాతీయస్థాయి కోచ్ తో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. క్రీడాకారులకు ఇంతటి మంచి అవకాశం కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్కు దక్కుతుందని.. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ క్రీడల అభ్యున్నతికి తాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని యలవర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం జాతీయ స్థాయిలో అత్యుత్తమ స్టేడియంగా అభివృద్ధి చెందేందుకు స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము ఎంతో సహకారం అందిస్తున్నారని ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ క్రీడాకారులు.. ఎన్టీఆర్ స్టేడియం ఉద్యోగులు పాల్గొన్నారు.

# మతం మారితే కులం మారుతుందా ? - దళిత నాయకులు పొంగులేటి



**గుడివాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** మతం మారినంత మాత్రాన కులం మారదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 25లోని 341లో మతం మారిన కులం మారదని అందుకే మత స్వేచను మన భారతదేశంలో కొనసాగుతుందని నేడు కేంద్ర ప్రభుత్వం చర్చికి వెళ్ళే వారు ఎస్సీలు బిసిలుగా గుర్తిస్తు న్యాయస్థానలలో తీర్పులు ఇస్తున్నారని ఇలాంటి చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తామని దళిత నాయకులు పొంగులేటి జయరాజు అన్నారు. శనివారం స్థానిక రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ భవనంలో దళిత నాయకులు కంచర్ల సుధాకార్, దారం కరుణాకార్, సాదే విజయబాబులతో కలసి పొంగులేటి మాట్లాడుతూ ఇటివల మద్రాస్ కోర్టులో చర్చికి వెళ్ళే వారు దళితులు కాదని బిసిలు అవుతారని తీర్పును ఇవ్వడం జరిగిందన్నారు. నరేంద్రమోడి ప్రధాని అయిన తరువాత కులం మధ్య చిచ్చు, మతాల మధ్య చిచ్చు పెడుతు మనువాధులను పెంచి పోషిస్తున్నరన్నారు. ఇతర కులాలకు చెందిన వారు క్రైస్తవులుగా మారితే వారి కులం మారలేదని, దళితులు మాత్రం చర్చికి వెళ్ళేతే వారిని మాత్రం బిసిలుగా గుర్తించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మన భారతదేశంలోని కేరళకు చెందిన బ్రహ్మణులు క్రైస్తవులుగా మారిన తప్పులేదుగాని దళిత హిందువులు క్రైస్తవులుగా మారితే తప్పని చెప్పడం దారుణమన్నారు. దళిత పూర్వీకులను అనాడు హిందు దేవాలయంలోకి, స్కూల్సకి రాకుండ చేయడం వల్ల అనాడు బ్రిటిష్ పాలకులు దళితలను వారీ దేవాలయంలోకి తీసుకు వెళ్ళడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం దళిత హక్కులను కాలరాయాలని చూస్తే దేశవ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు తంటేపూడి అనిల్, మెండా మధుబాబు, పాస్టర్లు ధనరాజ్, ఏసుపాధం, తదితరులు పాల్గొన్నారు.

# కీచక లెక్చరర్ పై చర్యలు తీసుకోండి

● తల్లిదండ్రుల,విద్యార్థి సంఘాల ఆందోళన



**శేరిలింగంపల్లి,నవంబర్ 30 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి:విద్యాబుద్ధులు నేర్పాల్సిన లెక్చరర్ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించి వృత్తికే కలంకం తెచ్చిన సంఘటన మదీనాగూడ శ్రీచైతన్య కాలేజీలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే బాధిత విద్యార్థిని,వారి తల్లిదండ్రులు,స్టూడెంట్స్ యూనియన్స్ తెలిపిన వివరాల ప్రకారం.. మదీనాగూడా శ్రీ చైతన్య కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్ గా పనిచేస్తున్న హరీష్ గత కొంతకాలంగా విద్యార్థినులను తరగతి గదిలోకి ఒంటరిగా పిలిచి అసభ్యంగా ప్రవర్తిస్తూ వారి ఫోన్ నంబర్లను తీసుకొని వారికి మెసేజ్ లు పెడుతున్నాడు. మీకు నాపై ఎలాంటి ఫీలింగ్స్ ఉన్నాయి. ఎప్పుడు కలుద్దాం,ఎక్కడ కలుద్దాం అంటూ మెసేజ్ లు పెడుతూ అమ్మాయిలను ఎక్కడ పడితే అక్కడ తాకుతూ వికృతానందం పొందుతున్నాడని విద్యార్థినిలు తెలిపారు. ఒకవేళ నేను చాట్ చేసిన బయటకు వస్తే యాసిడ్ పోసి చంపుతానని బెదిరించాడన్నారు. ఈ విషయం బయటకు వస్తే కాలేజీ పరువు పోతుందని కాలేజీ డీన్ నాగరాజు, ప్రిన్సిపాల్ ప్రభులు విద్యార్థులతో మాట్లాడి ఆ విషయం తల్లిదండ్రులకు చేరవేస్తే జీవితమే లేకుండా చేస్తామని బెదిరించారని విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఫిర్యాదు చేసినా లెక్చరర్ పై యాజమాన్యం చర్యలు తీసుకోకపోవడం మంచిది చూస్తుంటే కాలేజీ యాజమాన్యం లెక్చరర్ ను వెనకేసుకు వస్తున్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు లెక్చరర్ పై కేసు పెట్టేందుకు సిద్ధమయ్యారు. కాలేజీ ఎదుట విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న మియాపూర్ ఎస్సై కోన వెంకట్ కాలేజీ వద్దకు చేరుకుని బాధిత విద్యార్థులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ కోసం పర్సనల్ నెంబర్ ఇవ్వాలని, లేదంటే యాసిడ్ పోసి చంపుతానని బెదిరించారని విద్యార్థినులు ఎస్సై దృష్టికి తీసుకువచ్చారు. కెమిస్ట్రీ లెక్చరర్ హరీష్ ను విద్యార్థుల ముందుకు తీసుకువచ్చే వరకు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఆధునిక ప్రజా సైన్స్ ఉద్యమకారుడు గురజాడ అప్పారావు



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 30 (వార్తాప్రభ) :** కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో అభ్యుదయ కవి గురజాడ అప్పారావు 19వ వర్ధంతి సందర్భంగా జనవిజ్ఞాన వేది కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్ నాగరాజు అధ్యక్షతన కొండపల్లి నాగార్జున ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిధులుగా జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పట్ల కామేశ్వరరావు, న్యాయవాది ఏ ఎలమందయ్య పాల్గొన్నారు. గురజాడ చిత్రపటానికి పూలదండ వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పెట్ల కామేశ్వరరావు మాట్లాడుతూ కలం పట్టిన యోధుడు గురజాడ అన్నారు తెలుగు సాహిత్యంలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ వ్యక్తి గురజాడని కొనియాడారు. భారతీయ సంస్కృతి చరిత్ర సాహిత్య భావాలను యువతరానికి గుర్తుండే విధంగా తన రచనల ద్వారా తెలియ జేశారన్నారు తెలుగు భాష సాహిత్యం సేవ చేశారన్నారు. ప్రజల భాషకు సాహిత్య గౌరవాన్ని కలిగించటం స్త్రీలను కట్టు బానిసత్వం నుంచి విముక్తి కలిగించి స్వేచ్ఛ స్వాతంత్రాలను పొందాలని స్ఫూర్తిని రగిలించడం అనే రెండు లక్షలతో సాహిత్య రచన చేశారన్నారు ఆధునిక ప్రజాసైన్స్ ఉద్యమకారుడు గురజాడ అని అన్నారు. న్యాయవాది ఎలమందయి మాట్లాడుతూ బాల్యవివాహాలు వితంతు వివాహాలు వేశ్య వ్యవస్థ నిర్మూలన కులమత సాంప్రదాయాలు మూడాచారాలు అవినీతి మొదలైన అంశాలను రూపుమాపే దిశగా కన్యాశుల్కం లాంటి రచనలు మార్గ నిర్దేశం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో జె వి వి కొండపల్లి శాఖ కార్యదర్శి ఎస్కె సర్దార్ సాహెబ్, సహాయ కార్యదర్శి చేతన్ మురళి, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనుమానాలు నివృత్తి చేయాలి:కురసాల కన్నబాబు



**కాకినాడ,నవంబర్ 30 (వార్తాప్రభ) :** అసలు కూటమి నాయకుల మధ్య సఖ్యత ఉందా అనే అనుమానం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో సామాన్య ప్రజలకు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ మంత్రి కురసాల కన్నబాబు కూటమి ప్రభుత్వంపై తన దైన శైలిలో సెటైర్లు వేశారు. శనివారం తన పార్టీ కార్యాలయంలో కన్నబాబు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు కావాలని జనసేన, భాజపా కలిసి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కాకముందే ప్రజలపై అనేక రకాలుగా బాదుడు కార్యక్రమం చేపట్టారని దానిలో భాగమే విద్యుత్ చార్జీలు పెంపు అని అన్నారు. బాబు షూరిటి బాదుడు గ్యారంటీ ప్రారంభం అయిందని కన్నబాబు విమర్శించారు. సాక్షాత్తు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నే రాష్ట్రానికి సంబంధించిన పోర్టులోకి రానీవటం లేదని అన్నారంటే కూటమి ప్రభుత్వంలో ఏమీ జరుగుతుందని అనుమానం ప్రజల్లో మొదలైందని అన్నారు. సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి కాకినాడ పోర్టులో ఎవరైనా తీవ్ర వాదులు వస్తే ఎవరూ సమాధానం చెపుతారని అనడం ఆయన ప్రభుత్వాన్ని ఆయనే ప్రశ్నించు కున్నారన్నారు. ఏది ఏమైనా రాష్ట్రంలో ఎక్కడ ఏమి జరిగిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నింథలు వేయడం సరికాదని హితవు పలికారు. 2014లో 29వేల కోట్ల విద్యుత్ బకాయిలు ఉండేవని,2019 నాటికి 84వేల కోట్లకు తీసుకుని వెళ్లిన ఘనత అప్పటి , ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలిపారు. గత 5సంవత్సరాలుగా విద్యుత్ చార్జీలు పెంచమని బాకాలు ఊదిన చంద్రబాబు, ఇప్పుడు విద్యుత్ చార్జీలు పెంచి 15000వేల కోట్ల భారం ప్రజలపై మోపడం అతని యొక్క దిగాజారు తనానికి నిలువెత్తు నిదర్శనం అని ఎద్దేవా చేశారు. ఐదు నెలల కిందట ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న పి డి ఎస్ బియ్యం ఇప్పుడు మళ్ళీ విదేశాలకు ఎగుమతి అవ్వడం వెనుక ఎవరి హస్తం ఉందో ప్రజలకు తెలియచేయ వలసిన బాధ్యత కూటమి ప్రభుత్వం మీద ఉందని స్పష్టం కన్నాబాబు చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో 92% పూర్తయిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

● గడువును పొడిగిస్తే బాగుంటుంది: జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి



**కూకట్‌పల్లి,నవంబర్ 30 (వార్తాప్రభ) :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ కుల సర్వే విజయవంతంగా సాగిందని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అన్నారు. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారమే తెలంగాణలో కులగణన చేయడం శుభ పరిణామం. కులగణనతో ప్రజల ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయన్నారు. కేంద్రం జనగణనలో కులగణన చేయాలి. కులగణన సమాజానికి ఎక్స్ రే అని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. కులగణన విషయంలో తమ పోరాటం నిరంతరం సాగుతుందని దుండ్ర కుమారస్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న సమగ్ర ఇంటింటి కుల గణన సర్వేకు మరింత సమయం ఇస్తే బాగుంటుందని జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా కులగణనలో వివరాలను నమోదు చేసుకోని కుటుంబాలు ఉన్నాయని, వారిని పరిగణలోకి తీసుకుని కులగణన చేయడానికి గడువును పొడిగిస్తే బాగుంటుందని దుండ్ర కుమారస్వామి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుల గణన సర్వేలో వీఐపీలు కూడా వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా జీహెచ్ఎంసీ ఏరియాలోనే ఎక్కువ మంది తమ వివరాలను ఎన్యుమరేటర్లకు చెప్పడంలేదని గుర్తించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే సర్వే 92 శాతం పూర్తయినట్లు అధికారులు ప్రకటించారు. 100 శాతం పూర్తవ్వడానికి ఇంకాస్త సమయం ఇవ్వాలని సూచిస్తున్నామన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం కార్తీక వన సమారాధన

● ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి..



**కైకలూరు,నవంబర్ 30 (వార్తాప్రభ) :** కైకలూరు నియోజకవర్గ శ్రీ కృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, కైకలూరు సిఎన్ఆర్ గార్డెన్ లో జరిగిన 21 వ కార్తీక వన సమారాధన కార్యక్రమంలో, కైకలూరు నియోజకవర్గం నుండి యాదవ సంఘస్తులు వందల సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ కృష్ణ యాదవ సంక్షేమ సంఘం వన సమారాధనను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులు ముఖ్య అతిధిగా పాల్గొన్న గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. కైకలూరు నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం వారు మంత్రి కొలుసు పార్థసారధిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ యాదవ సంఘ పెద్దలు, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.